వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 28, జూన్ 2024
16 పేజీలు



# నేడు ఓరుగల్లుకు సీఎం రేవంత్ రాక

- వరంగల్‌కు వరాలు కురిపించేనా..?
- కోటి ఆశలతో ఓరుగల్లు ప్రజలు



2లో..

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

పార్లమెంట్ ఎన్నికల సమరం తర్వాత మొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి నేడు ఓరుగల్లు జిల్లాకు రానున్నారు. నూతనంగా కొలువైన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గత పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలలో భాగంగా ఓరగల్లు జిల్లా ప్రజలకు ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి హామీలు ఇచ్చిన విషయం తెలిసిందే. తెలంగాణ



# వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**మంత్రి కొండా సురేఖ**

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

హనుమ కొండ వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్రష ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని రాష్ట్రష పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి అధికారిక పర్యటన నేప థ్యంలో మీడియా సమావేశాన్ని మంత్రి నిర్వ హించారు. మీడియా సమా వేశంలో రాష్ట్రష పర్యావరణ, అటవీ, దేవా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుండి నేరుగా హెలికాప్టర్ ద్వారా

# అధైర్య పడొద్దు అండగా ఉంటా

- అభివృద్ధికి సహకరించండి, అభివృద్ధి నిరోధక శక్తులకు కాదు
- సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తా
- రాబోయే తరానికి భరోసా అవుతా ...
- మారుమూల గొత్తికోయ గూడెంలో ఎస్పీ శబరీష్ పర్యటన

2లో..

ములుగుక్రైం, ప్రభాతవార్త :

బాహ్య ప్రపంచానికి దూరంగా జీవిస్తూ అనేక సమస్యలతో సహజీవనం చేస్తున్న మారుమూల గుట్టగొత్తికోయగుంపును సందర్శించిన జిల్లా ఎస్పీ డా. శబరీష్ సందర్శించారు. అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఆ గిరిజనులను చూసి చలించిపోయారు. ముసలమ్మ గుట్ట గొత్తికోయగూడెం








# అధైర్య పడవద్దు, అండగా ఉంటా

**మొదటి పేజీ తరువాత**

గొత్తికోయగూడెం ప్రజలతో మమేకమైన ఎస్పీ వారి యొక్క సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని సమీక్షించారు. వర్షాకాలంలో వారుప్రధానంగా త్రాగునీరు, దోమల బెడద వంటి సమస్యలు ఎదుర్కొంటున్నట్లు ఎస్పీ గ్రహించారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. అలాగే వర్షాకాలం అయినందు దోమలతో సమస్య లేకుండా దోమతెరలు అందజేస్తామని, మలేరియా, డెంగ్యూ, ఇతర జ్వరాల పట్ల జాగ్రత్తలు వహించాలని వారికి సూచించారు. ప్రజలు దేనికి అధైర్య పడవద్దని, అన్ని వేళలా పోలీసు శాఖ అండగా ఉంటుందని అన్నారు. గూడెంలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోఆలని, గూడెంలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లల పట్ల జాగ్రత్తలు వహించాలని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలు, అనారోగ్యంతో ఉన్న పిల్లలు, మధ్య



వయస్సులు, వృద్ధులు ఏదైనా సమస్యతో ఇబ్బంది పడుతుంటే వెంటనే స్థానిక సీఐ, ఎస్సైలకు సమాచారం అందించాలన్నారు. అక్రమంగా అడవిని ఎవరు నరకవద్దని సూచించారు. మారుమూల గుట్టగొత్తికోయ ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.

**-అభివృద్ధికి సహకరించండి .. అభివృద్ధి నిరోధక శక్తులకు కాదు**

ఏజెన్సీ ప్రాంతంలో దట్టమైన అడవుల మధ్యలో జీవనం కొనసాగిస్తున్న



గొత్తి కోయగుంపు ప్రజల సమస్యల పరిష్కారం దిశగా ముందడుగు వేసిన జిల్లా ఎస్పీ తమ స్వార్ధ ప్రయోజనాల కోసం అసాంఘిక శక్తులు అమాయక గొత్తి కోయ ప్రజలను మభ్యపెట్టి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్న అసాంఘిక శక్తులకు ఎవరూ కూడా ఆశ్రయం ఇవ్వవద్దని హెచ్చరించారు. అభివృద్ధికి సహకరించండి .. అభివృద్ధి నిరోధక శక్తులకు కాదు అని హితవు పలికారు. అనుమానిత వ్యక్తులు ఈ గూడాలకు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

**-రాబోయే తరానికి భరోసా అవుతా ...**

ముసలమ్మ గుట్టపై నివసిస్తున్న గొత్తికోయ గుంపు పిల్లలతో ఎస్పీ ముచ్చటించారు. పిల్లలకు మంచి భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా పిల్లలను చదివించే దిశగా కృషి చేయాలని తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. వారు విద్యను అభ్యసించడానికి పోలీసు శాఖ ప్రోత్సాహకాన్ని అంది స్తుందని, ఏ అవసరం వచ్చినా సహాయం చేయడానికి ముందుం టుందని అన్నారు. అనంతరం పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు, అరటిపండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఏటూరునాగారం మహేష్‌గీతే, డీఎస్పీ ములుగు రవీందర్, సీఐ ఏటూరునాగారం శ్రీనివాస్, ఎస్సై మంగపేట టీ.వీ.నూరి, ఎస్సై ఏటూరునాగారం, తాజుద్దీన్, స్పెషల్ పార్టీ సిబ్బంది సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సిఎం ఫోటో బ్యానర్‌తో వైద్య శిబిరం

**వైద్యాధికారుల నిర్లక్ష్యం పట్ల పలు విమర్శలు**

*ఏటూర్‌నాగారం,జూన్ 27, ప్రభాతవార్త:*



మాజీ సిఎం మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఫోటోలు కలిగి ఉన్న బ్యానర్‌లతో వైద్యశిబిరం నిర్వహించడం పట్ల పలువురు వైద్యాధికారుల నిర్లక్ష్యం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని టిటి డబ్ల్యూ ఆర్‌డిసి బాలికల కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన జాతీయ సికిల్ సెల్ అనిమియా నిర్మూలన కార్యక్రమం మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని రొయ్యూరు పిహెచ్‌సి వైద్యాధి కారులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, వైద్యశాఖ మంత్రి హరీష్‌రావు ఫోటోలు కలిగిన బ్యానర్ టేబుల్‌పై ఏర్పాటు చేయడం పట్ల వైద్యశిబిరాలపై వైద్యా ధికారులకు ఇంత నిర్లక్ష్యమా అంటూ పలువురు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా వైద్య శిబిరాలు నిర్వహించేటప్పుడు కనీసం నూతన బ్యాన ర్‌లు ఏర్పాటు చేయాలనే ఆలోచన వైద్యులకు రాకపోవడం శోచనీయం. ఇక ముందైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి వైద్య శిబిరాల అవగాహన కార్యక్రమాలలో నూతన బ్యానర్‌లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా మేరుగు రమేష్

**లయన్స్ ప్రధాన కార్యదర్శిగా చుంచు రమేష్**

*ములుగు, జూన్ 27, ప్రభాతవార్త :*



ములుగు లయన్స్ క్లబ్ పదవ చాటర్ నైట్ 11 ఇన్స్టాలేషన్ కార్యక్రమం అధ్యక్షులు పూజారి రఘు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ లయన్స్ క్లబ్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వర్ రావు చీఫ్ గెస్ట్‌గా రావడం జరిగినది. 2024, 2025 సంవత్సరానికి గాను నూతన ములుగు లయన్స్ క్లబ్ నూతన జనరల్ బాడీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మేర్గు రమేష్, ప్రధాన కార్యదర్శిగా చుంచు రమేష్, కోశాధికారిగా సానికొమ్ము రవీందర్ రెడ్డి, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గా దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్‌గా గండ్రకోట సుధీర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటేశ్వర్ రావు 320 ఎఫ్ జిల్లా గవర్నర్ మాట్లాడుతూ ములుగు లయన్స్ క్లబ్ గత పది సంవత్సరాల నుండి మారుమూల ప్రాంతాలలో హెల్త్ క్యాంపులు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు, హెల్త్ అవగాహన సదస్సులు విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, ప్యాడ్స్, టై, బెల్టులు అందజేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ 320 ఎఫ్ జిల్లాలోనే సేవా కార్యక్రమాల్లో ముందుందని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సభ్యులచే ఫస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మేర్గు రమేష్, చుంచు రమేష్‌లు మాట్లాడుతూ ములుగు లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ముందుకు సాగుతామని, అనేక సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి 20 ఎఫ్ జిల్లా సెకండ్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి, 320 ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె హబీబ్ లయన్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జోన్ చైర్ పర్సన్ భాస్కర్ రెడ్డి లయన్, దొంతి రెడ్డి బలరాం రెడ్డి లయన్, ఎస్. కమలాకర్ లయన్, కొండి సాంబశివ లయన్, గంగిశెట్టి శ్రీనివాస్ లయన్, బోయినపల్లి శ్రీధర్ రావు లయన్, నరెడ్ల భాస్కర్ లయన్, గండ్రకోట సుధీర్ లయన్, సముద్రాల రఘు, ముక్కు సుబ్బారెడ్డి లయన్, బద్రి లయన్, వెల్దండి శ్రీధర్ లయన్, ఆడెపు రాజు ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ఓరుగల్లుకు సీఎం రేవంత్ రాక

**మొదటి పేజీ తరువాత**

రాష్ట్రంలో నూతనంగా కొలువైన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టగా ప్రజలకు ఇచ్చినహామీలు కొన్ని నెరవేర్చడం లేదనే విమర్శలను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కొంటుంది. విపక్షాల నుండి విమర్శలే కాకుండా ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ఆలస్యం అవుతుండటంతో ప్రజలు నిరుత్సాహంగా ఉన్నవిషయం తెలిసిందే. ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీలలో రుణమాఫీ, రైతుబంధు, పెన్షన్ పెంపు గృహిణికి 2500 అమలు తదితర అంశాలపై ప్రజల నుండి కొంత వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో ఇటీవలనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రైతులకు రూపాయలు రెండు లక్షల రుణమాఫీపై కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కాగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా పిలువబడుతున్న ఓరుగల్లుకు గతంలో పాలకులు వరాలు కురిపించి విస్మరించారనే విమర్శలు మెండుగా ఉన్నాయి. కాగా గత డిసెంబర్‌లో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో, లోక్ సభ ఎన్నికల సందర్భంలో సీఎం రేవంత్‌రెడ్డి రెండు మూడు పర్యాయాలు ఓరుగల్లుకు వచ్చిన సందర్భంగా ఓరుగల్లు నగర ప్రజలతో పాటు రూరల్ ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాళిక సమస్యలపై దృష్టి సారిస్తానని పదే పదే చెప్పిన విషయం ఓరుగల్లు ప్రజలు నేటి సీఎం రేవంత్‌రెడ్డికి నేడు గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా వరంగల్ రూరల్ జిల్లాలోని సంగెం, గీసుగొండ పరిధిలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు పురోగాభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించినట్లు తెలుస్తోంది. నేడు మొట్టమొదటగా ఉమ్మడి జిల్లా పర్యటన సందర్భంగా మొదటగా సంగెం మండలం చింతలపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఎలిప్యాడ్‌లో ప్రత్యేక ఫ్లైట్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి విచ్చేసి మెగా టెక్స్‌టైల్ పరిశ్రమ పురోభివృద్ధిపై అధికారులతో చర్చించనున్నారు. తదనంతరం హన్మకొండ హంటర్‌రోడ్డులో నూతనంగా ఏర్పడిన మెడికోవో ఆసుపత్రిని ప్రారంభించనున్నారు. హన్మకొండ నగరంలోని నయీమ్‌నగర్ పెద్దమోరి పనులను సందర్శించిన అనంతరం ఓరుగల్లు నగర సమగ్రాభివృద్ధిపై హన్మకొండ కలెక్టరేట్‌లో కూడా, కార్పొరేషన్ అధికారులతో రివ్యూ



నిర్వహించనున్నారు. ఓరుగల్లు నగరంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్‌లతో సమీక్ష జరుపనున్నారు. ముఖ్యంగా ఓరుగల్లు నగర వాసులు ఎదుర్కొంటున్న అండర్ డ్రైనేజీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. నగరంలో అంగర్గత రోడ్లు, పారిశుధ్య పనులు నగర చుట్టూరా వస్తున్న ఔటర్‌రింగ్‌రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్డు పనుల వేగవంతంపై చర్చించనున్నారు. ముఖ్యంగా నగరంలో గత పది సంవత్సరాలుగా గూడు లేని నిరుపేదలు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కోసం



ఆశతో ఎదురుచూస్తున్న లబ్ధిదారుల విషయంపై, గజంకూడా జాగలేని నిరుపేదలకు నివేశ స్థలాల కేటాయింపుపై, దీర్ఘకాలికంగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న నివేశన స్థలాలపై సైతం అధికారులతో సీఎం చర్చించనున్నారు. అంతేకాకుండా మామునూరు ఎయిర్‌పోర్టు పునరుద్దరణ పనులతో పాటు దక్షిణ మధ్య రైల్వేలకు గుండెకాయగా ఉన్న కాజీపేట రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక డివిజన్ ఏర్పాటు, కోచ్ ఫ్యాక్టరీ మంజూరి, మెరుగైన వైద్యం కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధునాతన నిర్మిస్తున్న ఆసుపత్రి పనులపై, హన్మకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్ర నిర్మాణ పనులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించనున్నారు. అంతేకాకుండా వరంగల్ స్మార్ట్ సిటీ పనులతో పాటు నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సీఎం రేవంత్‌రెడ్డి పెడుతారన్న కోటి ఆశలతో ఓరుగల్లు నగర ప్రజలు వేచి చూస్తున్నారు. మరి నేడు సీఎం రేవంత్‌రెడ్డి ఓరుగల్లుపై వరాలు కురిపిస్తారో, సమీక్షలతోనే సరిపెట్టుకుంటారో వేచి చూడాలి.

# వ్యవసాయ కూలీలకు వేతన చట్టం తేవాలి

గూడూరు, జూన్ 27, ప్రభాతవార్త



వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం తేవాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా డివిజన్ నాయకుడు వీరెల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈమేరకు గురువారం తహసిల్ కార్యాలయానికి వెళ్లిన పార్టీ ప్రతినిధి బృందం డిటి కోమలకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న 14 కోట్ల మంది వ్యవసాయ కూలీల ఆర్థిక ప్రయోజనాల ధృష్ట్యా మెరుగైన వేతన చట్టం కావాలని ఎన్నో పోరాటాలు నిర్వహించినప్పటికీ పాలకులు ఆ దిశగా చర్యలు చేపట్టలేదన్నారు. యేడాదిలో సగం దినాలు మాత్రమే గ్రామీణ ప్రాంతల్లో కూలీ పనులు దొరుకుతాయని ఆ తర్వాత పనుల కోసం పట్టణ ప్రాంతాలకు కూలీలు వలసలు వెళుతున్నారన్నారు. పెరిగి నిత్యావసర సరుకుల ధరలను ధృష్టిలో పెట్టుకొని కూలీ కుటుంబాలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని కోరారు. ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వ్యవసాయ కార్మికుడి కుటుంబానికి రూ.12 వేల ఆర్థికసాయాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేసారు. ఉపాధిహామీ పథకం ద్వారా 300 రోజుల పని దినాలతో కూలీలకు 600 రోజుల కూలీ గిట్టుబాటు అయే విధంగా ఆ పథకంలో సవరణలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెద్దకాసు కొమురమల్లు, అడ్డూరి బ్రహ్మచారి, ఎ ర్రబెల్లి రాజు, వెంకటయ్య, వీరన్న, వెంకన్న, కిరణ్, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు అండగా జ్వాలా ట్రస్ట్ షూస్, వాటర్ బాటిల్‌లు అందించారు

మంగపేట జూన్27, ప్రభాతవార్త

జ్వాలా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మంగపేట మండలంలోని మండల



పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల కోమటిపల్లిలో విద్యార్థులకు 25జతల షూస్ బహుకరించడం జరిగిందని ట్రస్ట్ ఛైర్మెన్ కోడెల నరేష్ తెలిపారు. ఈసందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు కొలగట్ల నరేష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అందుకు జ్వాలా ట్రస్ట్ సహాకారం ఎల్లప్పటికీ ఉంటుందన్నారు. అదే విధంగా కమలాపురం హై స్కూల్‌లో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు వాటర్ బెల్ కార్యక్రమం గురించి తెలిపారు. నీటి యొక్క విలువను మరియు నీరు త్రాగడం వల్ల ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. జ్వాలా ట్రస్ట్ సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో హెడ్ మాస్టర్ సారయ్య, ట్రస్ట్ ఛైర్మెన్ కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ తాడ్వాయి మండల కమిటీ మీడియా ఇంచార్జి బింకారి కార్తీక్, ఉపాధ్యాయులు మహేందర్ అశోక్, జ్యోస్నా, జ్వాలా ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు కారుబోతుల మణివర్మ, ఇంతియాజ్. లోడారి ప్రవీణ్ తదితరులు మిగతా సభ్యులు పాల్గోన్నారు.

## అనారోగ్యంతో మాజీ వార్డు సభ్యుడు మృతి

గూడూరు, జూన్ 27, ప్రభాతవార్త



మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు బానోతు పూల్‌సింగ్ (46) అనారోగ్యంతో మృతి చెందాడు. గూడూరు ఉమ్మడి గ్రామపంచాయతిగా ఉన్న రోజుల్లో వార్డు సభ్యుడిగా కొనసాగిన పూల్‌సింగ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధపడుతున్నాడు. కాగా బుధవారం రాత్రి ఒక్కసారిగా అస్వ స్థతకు గురైన పూల్‌సింగ్ కొద్దిసేపటికే మృతి చెందినట్లు తండావాసులు తెలిపారు. పూల్‌సింగ్ మృతితో ఏపూరులో విశాదం చోటు చేసుకంది. కాగా పూల్‌సింగ్ మృత దేహాన్ని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు

## విద్యుద్ఘాతంతో రైతు మృతి

కేసముద్రం రూరల్, జూన్ 27, ప్రభాతవార్త



మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన రైతు వాలేరు ప్రకాష్(40) వ్యవసాయ బావి దగ్గర విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. రైతు ప్రకాష్ పొలంనారు మడికి నీరు పెట్టే క్రమంలో మోటారు నడువనందున విద్యుత్ ట్రాన్స్‌ఫారం నుండి వచ్చిన సర్వీస్ వైర్‌ను సరిచేసే క్రమంలో కరెంట్ షాక్ గురై అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రకాష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియాఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య సరోజన, కుమారులు నాగేష్, బిష్మాంత్‌లు ఉన్నారు. ప్రకాష్ మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## రైతులకు అవగాహన సదస్సు

కేసముద్రం రూరల్, జూన్ 27, ప్రభాతవార్త



మండంలోని కల్వల గ్రామంలో కెవికె మల్యాల శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు శాస్త్రవేత్త ఎన్.కిషోర్, డాక్టర్ ఈ.రాంబాబులు ఖరీఫ్ సీజన్‌లో పత్తి, వరి, మిరప, మొక్కజోన్న తదితర పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పత్తి, ఆయిల్‌ఫామ్ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఈవో మేఘన, కార్యదర్శి అరుణ్‌జ్యోతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గురుకులాన్ని సందర్శించిన ఐటిడిఎ పిఓ

### ఏకలవ్య స్థల వివాదంపై సమీక్ష

గూడూరు, జూన్ 27, ప్రభాతవార్త



మండలంలోని దామరవంచ గ్రామంలో నిర్వహిస్తున్న గిరిజన బాలుర గురుకుల విద్యాలయాన్ని ఏటూరునాగారం ఐటిడిఎ పిఓ చిత్రమిశ్రా గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గురుకులంలో నెలకొని ఉన్న సమస్యలపై, నిర్వహణ తీరుపై పిఓ సమీక్షించారు. గురుకులానికి సంబంధించిన డార్మెటరీ హాల్ ్స, టాయిలెట్స్ మరమ్మతులు చేపట్టాలని ప్రిన్సిపాల్ ముత్తయ్య విజ్ఞప్తి చేయగా పిఓ సానుకూలంగా స్పందించారు. అనంతరం గూడూరు తహసిల్ కార్యాలయాన్ని పిఓ సందర్శించారు. పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఏకలవ్య పాఠశాల భవన సముదాయ నిర్మాణ స్థలానికి సంబంధించి నెలకొని ఉన్న వివాదంపై పిఓ సమీక్షించారు. ఏకలవ్య భవన నిర్మాణ పనులను అడ్డుకుంటున్న రైతులు అప్పటికే తహసిల్ కార్యాలయానికి చేరుకొని ఉండగా పిఓ వారితో మాట్లాడారు. తమకు ప్రత్యామ్నాయం చూపిన తర్వాతనే ఏకలవ్య భవన సముదాయ నిర్మాణం చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేసారు. పిఓ వెంట ఆర్డీఓ అలివేలు, డిడి ఎర్రయ్య, తహసిల్దార్ స్వేత తదితరులు ఉన్నారు.

## బీసీల ముద్దుబిడ్డ బీర్ల ఐలయ్యకు మంత్రి ఇవ్వాలి

### -భువనగిరి నర్సింగరావు

మోటకొండూర్ ప్రభాతవార్త:



బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని మండల పరిధిలోని రాయికుంటపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు భువనగిరి నర్సింగరావు ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుడిలో గురువారం కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. శాసనసభ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఆలేరు నియోజకవర్గంలో గెలుపొందిన ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్నకు మంత్రి పదవి ఇవ్వాలని, ఎల్లమ్మ గుడి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆయన తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కేటావత్ మురళి నాయక్, మహమ్మద్ అన్వర్, యాదగిరి సిద్ధారెడ్డి, బాలరాజు, కృష్ణ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీలోని మురికి నీటి కాల్వకు శాశ్వత పరిష్కారం చూపాలి

**-నాయబ్ తాసిల్దార్‌కు వినతిపత్రం**

**-సిపిఎం పార్టీ కాటారం మండల కార్యదర్శి ఆత్మూరి శ్రీకాంత్**

*కాటారం, జూన్ 27, ప్రభాతవార్త*

కాటారం మండల కేంద్రంలోని స్థానికంగా అంబేద్కర్ కూడలికి చేరువలో ఉన్న ఎస్సీ కాలనీలోని మురికి నీటిని శాశ్వత పరిష్కారం చూపించాలని డిప్యూటి తాసిల్దార్ రామ్మోహన్ కి వినతిపత్రం గురువారం వినతి పత్రాన్ని అందజేసినట్లు సిపిఎం మండల కార్యదర్శి అత్మూరి శ్రీకాంత్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఎస్సీ కాలనీలో ఉండే మురికి నీటి సరఫరా కోసం ఏర్పాటుచేసిన డ్రైనేజీ కాలువలో నీటి సరఫరా లేక చెత్తాచెదారం పేరుకుపోయి మురికి నీరంతా నిలవడం వల్ల



ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతన్నారని, ఈ మురికి నీరు పేరుకపోవడం వలన దోమలు, డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులను కలిగించే ఇతరత్రా కీటకాలు తయారై ప్రజలను అనారోగ్య బారిన పడేస్తున్నాయని, అక్కడ నివసించే అణగారిన వర్గాలకు, ఆ ప్రజల పిల్లలకు, ఆ పిల్లల భవిష్యత్తుకు ప్రమాదం ఉన్నదని, దానివలన అక్కడ ఉండే చిన్న చిన్న కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో పడేటువంటి ప్రమాదం ఉందని, ఎప్పుడైనా గ్రామపంచాయతీ సిబ్బంది తాత్కా లికంగా చెత్తని తొలగిస్తే తప్ప, ప్రజలకు కనీసం తాత్కాలిక ఉపశమనం కూడా లేకుండా పోతుందని, ఆ కాలువ నా అనుకొని దాదాపు ఆ చుట్టు ప్రాంతంలో 200 కుటుంబాలకు పైగా నివసిస్తున్నారని, కొంతమంది రక్షణ చర్యలు పాటించిన ఎక్కువ మొత్తంలో ప్రజల ప్రాణాలకి ప్రజల ఆరోగ్యానికి నష్టం చేకూర్చే విధంగా ఆ కాలువ పరిస్థితి ఉందని, తక్షణమే తహసీల్దార్ ఈ కాలువకు శాశ్వత పరిష్కారం చూపించే విధంగా చర్యలు తీసుకొని అక్కడి అణగారిన సామాజిక వర్గాల ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని వినతిపత్రంలోబ కోరినట్లు ఆయన తెలిపారు. నాయకులు మంతెన సుధాకర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## కాటారం వార్త

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

# టీఎస్ జెన్కో ఆధ్వర్యంలోనే రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ నిర్మించాలి

**-కేటీపిపి సీఈ వినతిపత్రం అందజేసిన విద్యుత్ ఉద్యోగులు**

**-టిజిపిఈ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల నిరసన**

*గణపురం, జూన్ 27, ప్రభాతవార్త*



తెలంగాణ జెన్కో ఆధ్వర్యంలోనే రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ నిర్మించాలని మండలంలోని చెల్పూర్ శివారులోని కేటిపిపి విద్యుత్ ఉద్యోగులు గురువారం చీఫ్ ఇంజనీర్ సిద్దయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. కేటిపిపి టిజిపిఈ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులంతా ఏకమై పెద్ద ఎత్తున ప్లాంట్ లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం రామగుండం ఆర్టిఎస్ బీటీఎస్ జెన్కో కి చెందిన స్థలంలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ సింగరేణి ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఆర్టిఎస్ బి స్థానంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ టీఎస్ జెన్కో తరుపున నిర్మాణం చేపట్టినచో నిరుద్యోగ యువకులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలలు ఏర్పడతాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీపిఈ జెఏసి నాయకులు, ఇంజనీర్లు, కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన

**-వ్యసనాలకు దూరంగా ఉండండి**

**-కాటారం ఎస్సై మ్యాక అభినవ్**

*కాటారం, జూన్ 27, ప్రభాతవార్త*



అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారంలో జూనియర్ కళాశాల ఐటిఐ, మరియు పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి మాట్లాడుతూ....విద్యార్థులు దుర్వ్యసనాలకు దూరంగా ఉండి బాగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఉన్నతంగా ఎదగాలని అన్నారు. ప్రభుత్వ వైద్యశాల హెల్త్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ... మత్తు పదార్థాల వాడకం వల్ల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా మానసికంగా తీవ్ర ప్రభావం చూపుతోంది అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన కాటారం ఎస్సై మ్యాక అభినవ్ మాట్లాడుతూ...పల్లెలకు కూడా మత్తు పదార్థాలు విస్తరించాయని, కళాశాల విద్యార్థులే కాకుండా పాఠశాల విద్యార్థులు కూడా గంజాయి లాంటి మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మాదక ద్రవ్యాలను ఎవరైనా వాడిన, సరఫరా చేసిన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థి దశలోనే చట్ట పరమైన కేసులలో ఇరుక్కునట్లయితే భవిష్యత్తులో చాలా కష్టాలు ఉంటాయని, కాబట్టి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ భిక్షపతితో పాటు ఉపాధ్యాయులు సమ్మయ్య, సతీష్, షకీల్ ఖాన్, శ్రీధర్, రజిత, సుజాత వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగులు విధులకు గైర్హాజరు కాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తికి తోడ్పడాలి

**-కేటికే 18 ఇంక్లైన్ లో గైర్హాజరైన ఉద్యోగులకు కౌన్సిలింగ్**

*గణపురం, జూన్ 27, ప్రభాతవార్త*

సింగరేణి ఉద్యోగులు విధులకు గైర్హాజరు కాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తికి తోడ్పడాలని కోరారు. మండలంలోని బస్వరాజుపల్లి లోని సింగరేణి 18 ఇంక్లైన్ లో గురువారం విధులకు గైర్హాజర్ అయినటువంటి ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ... ఉద్యోగులు తమ విధులను సక్రమంగా హాజరైతే కుటుంబానికి ఆర్థికంగా దోహద పడుతుందని, అదేవిధంగా సంస్థ లాభాల బాటలో ముందుకు వెళుతుందని తెలిపారు. విధులకు గైర్హాజరు కావడం వల్ల ఉద్యోగం నుండి డిస్మిస్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులు గైర్హాజరు కాకుండా విధులకు హాజరైతే సంస్థ రక్షణతో కూడిన ఉత్పత్తితో ముందుకెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్‌లు భానుప్రసాధ్, రాంబాబు, సంక్షేమ అధికారి సాయికృష్ణ, పిటన సెకరేటరీలు శంకర్, రాజేష్, పిఎ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నా భూమి కబ్జా అయ్యింది

**-అక్రమార్కుల నుండి నాకు ప్రాణభయం ఉంది**

**-జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు**

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామానికి చెందిన గాజుల లక్ష్మి భర్త చంద్రమౌళి నా భూమి కబ్జాకు గురి అయింది. వారితో ప్రాణభయం ఉంది అని వేడుకొని జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. వివరాలకు వెళితే ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన గాజుల లక్ష్మి భర్త చంద్రమౌళి దామెర శివారులోని సర్వే నెంబర్ 462/బై/సి/1 నందు ఎకరా పద్దెనిమిది గుంట భూమి పట్టా పాస్ బుక్కుతో కలిగి ఉన్నానని, గతంలో నా భూమి పట్టా పాస్ బుక్కుతో కలిగి ఉన్నానని, గతంలో నా భూమి పక్కన ఉన్నటువంటి ఎడ్ల తిరుపతిరెడ్డి తండ్రి మల్లారెడ్డి వారికి కౌలుకు ఇచ్చినప్పటికీ 10 గుంటల భూమిని వారు కబ్జా చేసి తప్పుడు ఆరోపణలు చేస్తూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి నాపై కేసు పెట్టడమే కాకుండా నాపై దాడికి సిద్ధమయ్యారు అని అన్నారు. 2019లో ప్రభుత్వ ఆమోదిత లైసెన్స్ సర్వేయర్‌తో సర్వే చేయించి కొలతలు కొలవగా ఎకరం 18 గుంటలు ఉండాల్సింది పోయి 10 గుంటలు కబ్జాకు గురి అయినట్లు సర్వేర్ రిపోర్ట్ ఇచ్చారని అన్నారు. నా భూమిలోకి చొరబడి నన్ను ఫోన్లో బెదిరిస్తూ నాన భూతులు తిడుతూన్నారన్నారు. ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, సిఐ, ఎస్ఐలకు ధ్రువీకరణ పత్రలతో పాటు పంచనామా మండల సర్వేయర్ వివరాలు, పట్టా పాస్ బుక్ విరవాలు, సంబంధించిన వివరాలను పక్క జిరాక్స్‌తో వివరిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడమే కాకుండా 10 గుంటల భూమిని కబ్జా చేసిన వారిని శాఖ పరమైన చర్యలు తీసుకుని, నాకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను వేడుకున్నట్లు పత్రిక సమావేశంలో గాజుల లక్ష్మి భర్త చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా ఎడ్ల తిరుపతి రెడ్డిని వివరణ అడుగగా.. 462/3 పాడ్రాల సదానందం తండ్రి వెంకటయ్య పాండ్రాల రాజు భూమిలో 10 గుంటలు ఉండవచ్చు అన్నారు.

# మారని కాళేశ్వరం బస్టాండ్ బోర్డు

**-ఇంకా టిఎస్‌గానే కొనసాగింపు...!**

*కాళేశ్వరం, జూన్ 27, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణానికి అంటించిన బోర్డుపై ఇంకా టీఎస్ అని కొనసాగించడంపై ఆర్టీసీ అధికారులకు ఆదాయం పైన ఉన్న శ్రద్ధ ప్రయాణీకుల సౌకర్యాల పైన లేవని ప్రజలు చర్చించుకుంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టీఎస్ కు బదులు టీజీగా మారుస్తూ గెజిట్ జారీచేశారు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు వాహనాలు రిజిస్ట్రేషన్లు ప్రభుత్వ అనుబంధ సంస్థలకు టీజీ అని ముద్రించాలని సిఎస్ ఆదేశాలు జారీచేసి రెండు నెలలు గడుస్తున్నా ఆర్టీసీ అధికారులు మాత్రం కాళేశ్వరంలోని ప్రయాణప్రాంగణం బోర్డులో టిఎస్ కు బదులు టీజీ అని మార్చడానికి సమయం లేదన్నట్లుగా వ్యవహరించడం కొసమెరుపు.

# పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 :*

గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి అన్నారు. ఆయన గురువారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో జరిగిన పార్టీ మండల, పట్టణ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధిలో సీపీఐ పాత్ర మరువలేనిదన్నారు. మణుగూరు మండల అభివృద్ధికి కూడా సీపీఐ ఎనలేని సేవ చేసింది అన్నారు. రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని, అందుకోసం ఇప్పటి నుంచే గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో శాఖా సమావేశాలు ఏర్పాటుచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మికుమారి, ఆర్.లక్ష్మినారాయణ, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, ఎస్కె. సర్వర్, ఎస్వీ.నాయుడు, యడారి రమేష్, కామిశెట్టి రామారావు, పాయం లక్ష్మయ్య, కుటుంబరావు, రాఘవులు, రమేష్, రాజబాబు, జీవీ తదితరులు పాల్గొన్నారు.

# మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను సందర్శించనున్న సీఎం

**-ఏర్పాట్లను పరిశీలించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ: ఈ నెల 28 శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును సందర్శిస్తారని, పార్క్‌లో ఏర్పాటైన పరిశ్రమలు, మౌలిక వసతుల కల్పనపై టీఎస్ఐఐసీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ నెల 28 శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును సందర్శించనున్న నేపథ్యంలో గురువారం గీసుగొండ, సంగెం మండలాల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును గురువారం అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పరిశ్రమలు, పార్క్‌కు కేటాయించిన భూముల వివరాలతో కూడిన మ్యాప్‌తో పాటు హెలిప్యాడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టెక్స్‌టైల్ పార్క్ సందర్శనకు శుక్రవారం వస్తున్న సందర్భంగా టీఎస్ఐఐసీ అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

## నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర నాయకులకు సన్మానం

ప్రభాతవార్త- బాలసముద్రం: టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా గాడిపెల్లి మధు, కార్యవర్గ సభ్యులుగా కంకణాల సంతోష్, పెండెం వేణుమాధవ్‌లకు చోటు దక్కిన సందర్భంగా వరంగల్, హన్మకొండ జిల్లా, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీలో మన జిల్లా నుండి ప్రాతినిధ్యం దక్కటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. యూనియన్ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించాలని, జర్నలిస్టులకు అందుబాటులో ఉండాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షులు పీవీ మదన్‌మోహన్, గడ్డం కేశవమూర్తి, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు సంగోజు రవి, కొండం రవీందర్‌రెడ్డి, నార్లగిరి యాదగిరి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



మాణిక్య పూర్ గ్రామంలో మనస్థాపానికి గురై వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం మాణిక్య పూర్ గ్రామానికి చెందిన ఒల్లాల తిరుపతికి ఇద్దరు కుమారులు, పెద్ద కుమారుడు మహేందర్ గత మూడు నెలల క్రితం అనారోగ్య కారణాల చేత తన భార్య జ్యోతి పుట్టింటికి వెళ్లి కాపురానికి రాకపోవడంతో మనస్థాపానికి గురై తాగుడుకు బానిసై ఈనెల 23న ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరివేసుకోగా తల్లి సరోజను చూసి గ్రామస్తుల సహాయంతో చీరను తొలగించి హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అత్యవసర చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించి చికిత్స పొందుతూ ఈనెల 26న బుధవారం మృతి చెందడాని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అన్నారు. మృతుడికి భార్య ఓ కూతురు ఉన్నారు.

# కలెక్టరేట్ ఎదుట మున్సిపల్ కార్మికుల ధర్నా

**-కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్**

**-సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్**



ప్రభాతవార్త-సుబేదారి: మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం హన్మకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయడం జరిగింది. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని పర్మనెంట్ చేయాలని పనిముట్లు ఇవ్వాలని కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి సిఐటియు జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున గంటపాటు ధర్నా చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని హన్మకొండ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైనా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల నుండి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పి కాలయాపన చేస్తున్నారని అన్నారు. గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మికులతో ఏ విధంగా పని చేయిస్తారని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పి 5 సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు దాన్ని అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడే మున్సిపల్ కార్మికులకి వేతనాలు పెంచకపోవడం అన్యాయమని పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కార్మికులకు 21వేల రూపాయలు ఇస్తున్నారని తెలంగాణలో మాత్రం 16వేల రూపాయలు ఇచ్చి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. కనీస వేతనాల కోసం క్రమబద్ధీకరణ కోసం కార్మికులంతా ఐక్యంగా ఉద్యమాలు చేయడానికి సిద్ధం కావాలని రాగుల రమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి ఉప్పలయ్య మాట్లాడుతూ కార్మికులు ప్రమాదంలో ఇటీవల కాలంలో చనిపోతున్న వారికి ఎక్స్గ్రేషియా చెల్లించడం లేదని చనిపోయిన కుటుంబానికి 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకి పనిముట్లు మాస్కులు చెప్పులు గ్లౌజులు సబ్బులు కొబ్బరి నూనె సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్స్ ఇవ్వాలని ప్రభుత్వ ఆర్డరు ఉన్న దానిని మున్సిపల్ అధికారులు అమలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కనీస వేతనాలు పని భద్రత కల్పిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి హన్మకొండ పర్యటనలో ఆ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల భిక్షపతి, యూనియన్ నాయకులు ఏల్పుల ధర్మరాజు, యన్. రజిత, మున్సిపల్ యూనియన్ నాయకులు బరుపట్ల మహేష్, రఘు, ఎల్లస్వామి, నవనీత, యాస బాబు, రాజేంద్రప్రసాద్, సుధాకర్ రెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.




## ప్రగతి చక్రం అవార్డ్స్ పంపిణీ

ప్రభాతవార్త-బాలసముద్రం:



విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు గురువారం ప్రగతి చక్రం అవార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. హనుమకొండ డిపోలో డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఉద్యోగి తమ విధులను బాధ్యతయుతంగా నిర్వహించి అధిక ఆదాయం తేవాలని సూచించారు. అధిక ఆదాయము, పొదుపుగా ఇంధనం వాడిన ఉద్యోగులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికులను అభినందించి ప్రగతి చక్రం అవార్డులను ప్రధానం చేశారు. అంతేకాకుండా టిఎస్ఆర్టీసీకి అధిక ఆదాయ మార్గాలు-లక్ష్యే లక్ష్యం-టిఎస్ఆర్టీసి ఉద్యోగుల కర్తవ్యం వారి కుటుంబ సభ్యుల పాత్ర సహకారంపై వ్యాసరచన పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల పిల్లలకు సన్మానం, బహుమతులు ప్రధానం చేశారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్‌లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల పిల్లలకు కూడా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం(ట) కె. భాను కిరణ్, హనుమకొండ డిపో ట్రాఫిక్ సూపర్వైజర్ నజియా సుల్తానా, మెకానికల్ సూపర్వైజర్ వి. చంద్రశేఖర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ...?

**-నిరుద్యోగులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటాం**

**-కాకతీయ యూనివర్శిటీ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్**

ప్రభాతవార్త-బాలసముద్రం:



బాలసముద్రంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బైరపాక ప్రశాంత్ మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటాం, వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, ఉద్యోగాల నోటిఫికేషన్ హామీ, ఏమైందని, మెగా డీఎస్సీ విడుదల చేయాలని అన్నారు. గత ప్రభుత్వ ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలుగా అపాయింట్మెంట్ లెటర్స్ ఇచ్చి 30 వేల ఉద్యోగాలు ఇచ్చినట్టు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉపన్యాసంలో మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాల పోస్టులు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్ ఖాళీల సంఖ్యను పెంచకుండా నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచిన ఈ సంవత్సరం పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైనప్పటికీ విద్యా శాఖ మంత్రి లేకపోవడం మీ పరిపాలనకు నిదర్శనమని అన్నారు. బాకీ ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, ఉపాధ్యక్షులు కంజర్ల మనోజ్ కుమార్, రూరల్ జిల్లా కో ఆర్డినేటర్ లంక రాజగోపాల్, బిఆర్ఎస్వి రాష్ట్రనాయకులు కలకోట్ల సుమన్, గొల్లపల్లి వీరస్వామి, జిల్లా కార్యదర్శి హర్ష మధు, బిఆర్ఎస్వి నాయకులు పసునూరి టోనీ, పస్తం అనిల్, రత్నం అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# ములుగు జిల్లా కు జాతీయ ఆరోగ్య మిషన్ బృందం రాక

*ములుగు, జూన్ 27, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్, ఎన్.హెచ్.ఎం ద్వారా అమలవుతున్న జాతీయ కార్యక్రమాలను పరిశీలించేందుకు గాను సెంట్రల్ టీం డా. అనురాధ మెడోజు, సీనియర్ రీజినల్ డైరెక్టర్ మరియు డాక్టర్ పర్వీన్ సుల్తానా గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలపై రెండు రోజులు పరిశీలించేందుకు విచ్చేశారు. ప్రోగ్రాం ఆఫీసర్లు డా. రవీందర్, డా. పవన్, డా. శ్రీకాంత్, డా. రణధీర్‌లు పరిశీలన బృందానికి ఆహ్వానం పలికారు. డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో ప్రోగ్రాం ఆఫీసర్లతో పాటుగా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు మరియు సాంబయ్య డిపిఎంవో వారితో మొదటగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. జిల్లాలో కీటక జనిత వ్యాధులైన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ మొదలగు వ్యాధి నియంత్రణపై అమలవుతున్న తీరును గూర్చి సవివరంగా పరిశీలన బృందం తెలుసుకోవడం జరిగింది. అనంతరం జిల్లా ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. జిల్లా ఆసుపత్రిలో సూపరిండెంట్ డా. జగదీశ్వర్ ఆసుపత్రిలో అమలవుతున్న అన్ని కార్యక్రమాలను వివరించారు. మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలు, అసుపత్రి లో నిర్వహించు కాన్పులనుకు సంబంధించిన వివరాలను, ఆసుపత్రిలోని నవజాత శిశు సంరక్షణ కేంద్రం అందులో లభించు సౌకర్యాలు, ఐసీయు వార్డు, బ్లడ్ బ్యాంకు, సైకియాట్రిస్టు అందించు సేవలపై వివరించడం జరిగింది. పాలియేట్ కేర్ ద్వారా అందుతున్న దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సంబంధించిన సేవలను డా. వినయ్ వివరాలు పరిశీలిన బృందానికి తెలిపారు. ఈ సమయంలో



ఆసుపత్రిలోని రోగులకు కూడా పరిశీలిన బృందం వారు పొందుతున్న సౌకర్యాలపై అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలిన బృందం సందర్శించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాత శిశు సంరక్షణకు సంబంధించిన సేవలు ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి సేవలు గూర్చి సమీక్ష నిర్వహించడం జరిగింది. రికార్డ్సు, రిపోర్టులను కూడా తనిఖీ నిర్వహించడం జరిగింది. అసంక్రమిత వ్యాధులకు సంబంధించి, అందిస్తున్న సేవలు గురించి, వైద్యాధికారిని మరియు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారి వైద్య సిబ్బంది చే సమావేశం నిర్వహించడం జరిగింది. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పట్ల అమలవుతున్న తీరును సమీక్షిస్తూ, వాటికి సంబంధించి పలు సూచనలు సలహాలు, వైద్య సిబ్బందికి ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పరిశీలన బృందం వెంట ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. పవన్, డా. శ్రీకాంత్, డా. రణధీర్, ఆయూష్ వైద్యాధికారి సునిత, మానిటరింగ్ సూపర్‌వైజర్స్ సంపత్ భాస్కర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక సేవకు దక్కిన అరుదైన గౌరవం

**సమతా ఫౌండేషన్‌కు స్ఫూర్తి పురస్కారం**

**దుర్గం నగేష్, ప్రమీల దంపతులను**

**ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి**

**వసుందర విజ్ఞాన వికాస మండలి**

**చైర్మన్ వైద్యుల మధూకర్ రెడ్డి**

*ములుగు, జూన్ 27, ప్రభాతవార్త :*

తమ సంపాదనలో 20 శాతం పేద ప్రజలకు ఖర్చు పెడుతూ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం నగేష్, ప్రమీల దంపతులను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, వసుందర విజ్ఞాన వికాస మండల చైర్మన్ వైద్యుల తిరుపతి రెడ్డి అన్నారు. వసుంధర విజ్ఞాన వికాస మండలి (సామాజిక విజ్ఞాన వేదిక) 31 వ వార్షికోత్సవ వేడుకలు హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ ఏనుగు నరసింహరెడ్డి, బాల చెలిమి సాంపాదకులు వేద కుమార్, వసుంధర విజ్ఞాన వికాస మండలి చైర్మన్ వైద్యుల మధూకర్ రెడ్డి, ప్రధాన క్యాదర్శి గుడికందుల భూమయ్య, సామాజిక సేవకులు లక్ష్మీదేవి నరసయ్య లు హాజరై రాష్ట్రంలో వివిధ రంగాలలో సేవలందించిన వారికి స్ఫూర్తి పురస్కారాలు ప్రధానం చేశారు. దానిలో భాగంగా మార్షల్ దుర్గం నగేష్, ప్రమీల దంపతులు తమ సమతా ఫౌండేషన్ సభ్యులతో కలిసి అడిషనల్ కలెక్టర్ ఏనుగు నరసింహరెడ్డి, బాల చెలిమి సంపాదకులు వేద కుమార్ చేతుల మీదుగా 2024 సంవత్సరపు వసుంధర విజ్ఞాన వికాస మండలి స్ఫూర్తి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వసుంధర విజ్ఞాన వికాస మండలి చైర్మన్ వైద్యుల మధూకర్ రెడ్డి మాట్లాడుతూ మార్షల్ దుర్గం నగేష్ తమ సభ్యులతో గత 20



సంవత్సరాలుగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు సొసైటీ నినాదంతో అంబేద్కర్ ఐడియాలజీని వ్యాప్తి చేస్తూ, సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో నిరుపేదలకు విద్యా, వైద్యం, ఉపాధి మొదలైన సేవా కార్యక్రమాలు, కరోనా సమయంలో ఎంతో మంది నిరుపేదలకు సహాయ సహకారాలు అందించారని అన్నారు. అనంతరం దుర్గం నగేష్ మాట్లాడుతూ ఈ అవార్డుతో సామాజిక సేవలో మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. తనతో పాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఫౌండేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు సమతా ఫౌండేషన్ ద్వారా చేసిన కార్యక్రమాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరిదని అన్నారు. మేము చేసిన సేవలను గుర్తించిన స్ఫూర్తి అవార్డు అందించిన వసుంధర విజ్ఞాన వికాస మండలి చైర్మన్ వైద్యుల మధూకర్ రెడ్డికి, అవార్డు రావడానికి సహకరించిన రిటైర్డు పోలీసు సామాజిక కార్యకర్త లక్ష్మీదేవి నరసయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ చైర్మన్ జాడీ మాధవరావు, రిటైర్డు పోలీస్, సామాజిక సేవా కార్యకర్త లక్ష్మీదేవి నరసయ్య, చదువుల వెంకటరెడ్డి, కేకే డెవలపర్స్ కోట కుమార్, సమతా ఫౌండేషన్ సభ్యులు దుర్గం విశ్వనాథ్, ముడిమడుగుల సురేష్, చిదురు వసంతరావు, బండారి శివశంకర్, చీమల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సౌకర్యాలపై అదనపు కలెక్టర్ సమీక్షా

*ములుగు, జూన్ 27, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ పి. శ్రీజ జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో సిడిపిఓలకు, సూపర్‌వైజర్లకు అంగన్‌వాడీ ఆధునీకరణ మరియు త్రాగునీరు, టాయిలెట్స్ నిర్మాణంకి సంబంధించి ఎక్కడెక్కడ అవసరం ఉన్నది వాటిని గుర్తించి రిపోర్టు తయారు చేసి ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. ప్రభుత్వం ఇండ్లకై నిధులను సమకూర్చిందని అత్యవసరంగా రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలోని 10 అంగన్‌వాడీ కేంద్రాలు ఆధునీకరణకు, 100 కేంద్రాల్లో త్రాగు నీటి సౌకర్యం, 200 టాయిలెట్స్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని అన్నారు. అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫాం డ్రెస్సెస్ కుట్టించుటకు మహిళా స్వయం సహాయక కేంద్రాలను గుర్తించి కుట్టిస్తున్నామన్నారు. ములుగు జిల్లాలో మొత్తం 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల పిల్లలు 3196 ఉన్నారని, వారిలో బాలురు 1642, మందికి, బాలికలు 1554 మందికి యూనిఫాం కుట్టించి అందిస్తున్నామని తెలిపారు. ఈ రివ్యు సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ



అధికారి స్వర్ణలత లెనినా, సిడిపిఓలు స్వాతి, శిరీషా, మల్లీశ్వరి, హేమలత, ముత్తమ్మ మరియు 4 ప్రాజెక్టుల సూపర్ వైజర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వంత కోడలును ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి చేయించిన సర్వాపూర్ ఏఎన్ఎం

*ములుగు, జూన్ 27, ప్రభాతవార్త :*



ములుగు మండలం లోని రాయిని గూడెం పీహెచ్‌సి సర్వాపూర్ సబ్ సెంటర్ లో గత 18 సంవత్సరాల నుండి ఏఎన్ఎం గా పని చేస్తున్న మొదటి ఏఎన్ఎం తాల్లూరి ఉపేంద్ర గత 15 రోజుల క్రితం తన స్వంత కోడలును ములుగు ఏరియా ఆసుపత్రిలో డెలివరీ చేయించడం జరిగింది. గవర్నమెంట్ హాస్పిటల్‌లో తన కోడలును డెలివరీ చేయించి ఎందరికో ఆదర్శప్రాయమైన ఏఎన్ఎంను సోషల్ వర్కర్ గుండెబోయిన రవిగౌడ్ మరియు తోటి వైద్య సిబ్బంది గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ ఉపేంద్ర గత 18 సంవత్సరాలుగా మారుమూల గ్రామాలపై సర్వాపూర్, అంకన్నగూడెం, జగ్గన్నగూడెం, లాలయ్యగూడెం, పెగడపల్లి, దుబ్బగూడెం గ్రామాలలో పనిచేశారు. తన సబ్ సెంటర్ పరిధిలోని తనకు ఉన్నా రెండో ఏఎన్ఎం సులోచన మరియు ఆశాల సహకారం తో డెలివరీ తేదీకి దగ్గర ఉన్నా వారిద్దరికి పోయి కౌన్సిలింగ్ ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయ్యేలా చేశారు. రెండో ఏఎన్ఎం సులోచన, ఆశాలు గుండెబోయిన రమాదేవి, ధనలక్ష్మి, మమత, ఈశ్వరీ, సారలక్ష్మి, సర్వాపూర్, గవర్నమెంట్ పాఠశాల ప్రధానో పాధ్యా యులు జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ జూరెడ్డి నర్సమ్మ, రాధా, సునీత, కొండక్క, సోకారమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయుడు బిక్షపతి రిటైర్‌మెంట్

**ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ జి. పాణిని**

*ములుగు, జూన్ 27, ప్రభాతవార్త :*



ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ యుపిఎస్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించిన యు. బిక్షపతి గురువారం పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి ప్రధానో పాధ్యా యులుగా ఎం. రమేష్ సభాధ్యక్షులుగా వ్యవహరించగా, ముఖ్య అతిథులుగా ములుగు డీఈఓ జి. పాణిని, టిటియు ప్రధాన కార్యదర్శి ఏరుకొండ లక్ష్మీనరసింహ స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. డీఈఓ జి. పాణిని మాట్లాడుతూ 32 సంవత్సరాలు ఎంతో మందికి సేవలందించి పదవీ విరమణ పొందిన బిక్షపతి అభినందనీయుడని అన్నారు. రిటైర్మెంట్ తరువాత ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిటియు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, ఎంఈఓ కె. మల్లారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, ఎంఈఓ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు హనుమకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ తెలిపారు. హనుమకొండ డిపో పరిధిలోని వరంగల్, హనుమకొండ, కాజీపేట, ఖిలా వరంగల్, ధర్మసాగర్, వేలేరు, జమ్మికుంట, కమలాపూర్, సంగెం, ఐనవోలు, జఫర్గడ్, వర్ధన్నపేట మండలాల పరిధిలోని ప్రజలు తమ సమస్యలను, సూచనలు, సలహాలను ఇవ్వాలన్నారు. శుక్రవారం ఉదయం 11:00 గంటల నుండి 12 గంటల వరకు 9959226049 నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. డిపో పరిధిలోని ప్రజలు వినియోగించుకొని మెరుగైన సేవలు పొందేలా సూచనలు, సలహాలను ఇవ్వగలరని డిఎం తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

### పాఠశాల విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల అందజేత

### వెంకటాపూర్ ఎంఈఓ సామల శ్రీనివాస్


*ములుగు, జూన్ 26, ప్రభాతవార్త :*



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యాశాఖ కృషి చేస్తుందని వెంకటాపూర్ మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్ అన్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ బుర్ర రజిత అధ్యక్షతన జరిగింది. ఎంపీడీఓ, జడ్పీటీసీ హాజరైన ఈ సమావేశానికి విద్యాశాఖ తరుపున హాజరైన ఎంఈఓ మండల విద్యా వ్యవస్థకు సంబంధించిన విషయాలను అధికారులకు, సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు పాఠశాలలు తెరుచుకోక ముందే పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు ఎంఆర్సీకీ రావడం జరిగిందని అన్నారు. పాఠశాలలు జూన్ 12న పున: ప్రారంభం కావడంతో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాం లు అందజేయడం జరిగిందని వివరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో పదోన్నతులు, బదిలీల ప్రక్రియ చేపట్టిందని, అందులో భాగంగానే ఉపాధ్యాయులు పదోన్నతులు పొంది బదిలీలు జరిగాయని అన్నారు. అయితే ఎస్జీటీ ఉపాధ్యాయులు మాత్రం ఇంకా బదిలీలు కాలేదని, అవి కూడా వీలైనంత త్వరలో ప్రభుత్వం చేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సిఎం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, రాగిజావ, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలు అందజేస్తున్నామని, ఆయా గ్రామాలలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే నమోదు చేసేందుకు గౌరవ సభ్యులు కూడా తోడ్పాటును అందించాలని తెలిపారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా హౌజ్ ఎలక్షన్స్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో పాఠశాల హౌజ్ ఎన్నికల నియమవళిని పాటిస్తూ హౌజ్ ఎలక్షన్స్ ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశంలాంటి ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు చాలా కీలకంగా వ్యవహరిస్తాయని, ఎన్నికల ద్వారానే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలుపర్చగలుతామని, ప్రజలకు కావల్సిన అభివృద్ధి ఫలాలను చాలా సులభంగా అందజేయవచ్చని అన్నారు. ఎన్నికల వాతావరణం తలపించే విధంగా పాఠశాలలో పోలింగ్ స్టేషన్, పోలింగ్ కేంద్రం, పోలింగ్ ఆఫీసర్, ఓటింగ్ యంత్రం, రిటర్నింగ్ అధికారి, తదితర అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది ఔత్సాహికులు వారి ఉత్సాహాన్ని ప్రదర్శించి పోటీలో పాల్గొని కేటాయించిన గుర్తులను ప్రచారం చేసుకొని ఓట్లను అభ్యర్థించారు. ప్రత్యేకంగా వారు ప్రదర్శించిన నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఓట్లను లెక్కించడం జరుగుతుందని, గెలుపొందినవారికి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రమాణ స్వీకారం చేయించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చందుర్తి మండలంలో భారీ వర్షం

### - పొంగిపొర్లుతున్న ఒర్రెలు

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలంలో బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మల్యాల గ్రామంలోని వెంగళ చెరువు మత్తడి దూకడంతో రైతులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజుల నుంచి వర్షాల కోసం ఎదరు చూస్తున్న రైతన్నలకు భారీ వర్షం ఊరటను ఇచ్చింది. రామన్నపేట గ్రామంలో లౌడియా చెరువు మత్తడి దూకడంతో రాకపోకలకు కాస్త అంతరాయం కలిగింది. మండలంలో మిగతా గ్రామాల్లో కూడా వర్షాలకు ఒర్రెలు ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాకాలంలో ఇదే పెద్ద వర్షం అని మండల రైతులు తెలిపారు. భారీ వర్షానికి వరి పొలాలను దున్నేందుకు రైతులు సిద్ధమవుతున్నారు.



## పోటీ ప్రపంచంలో మహిళలు దూసుకుని వెళ్ళాలి

### - లయన్స్ క్లబ్ 320 జి జిల్లా గవర్నర్ హనుమాండ్ల రాజిరెడ్డి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** పోటీ ప్రపంచంలో మహిళలు దూసుకుని వెళ్ళాలని లయన్స్ క్లబ్ 320 జి జిల్లా గవర్నర్ హనుమాండ్ల రాజిరెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ జ్యోతినగర్‌లోని శ్రీనిధి చిట్స్ భవనంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 320 జి, వి హబ్ ఫౌండేషన్(ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ హబ్), శ్రీ సేవా మార్గ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా వ్యాపార వేత్తలకు, కొత్తగా వ్యాపారం ప్రారంభించే మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే మహిళా పారిశ్రామిక వేత్తలకు లభించే సబ్సిడీ లోన్‌ల వివరాలు, మహిళలకు విహబ్ ఫౌండేషన్ ద్వారా అందించే శిక్షణా కార్యక్రమాల గురించి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ 320 జి జిల్లా గవర్నర్ హనుమాండ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఇలాంటి అవగాహన కార్యక్రమం నిర్వహించడం ద్వారా తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడంతో పాటు ప్రస్తుతం ఉన్న ఈ పోటీ రంగంలో అన్ని రకాల శిక్షణ పొంది వ్యాపారాన్ని ముందుకు తీసుకెల్లగలరని, వి హబ్ టీమ్ రిసోర్సింగ్ వ్యక్తులు తమ హబ్ ద్వారా వారు చేస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ మునిపల్లి ఫణిత, వి హబ్ ఫౌండేన్ జిల్లా రిసోర్సింగ్ టీమ్ సురేష్ స్వాతి, అశ్వక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థలు, వాటిలో అందుబాటులో ఉన్న సిబ్బంది, విద్యార్థుల సంఖ్య, తొలి మెట్టు కార్యక్రమాల అమలు తదితర అంశాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పాఠశాలల్లోని విద్యార్థులకు జులై మొదటి వారంలో బేస్ లైన్ పరీక్ష నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకాడమిక్ అధికారి పిఎం.షేక్, మండల విద్యా శాఖ అధికారులు, జిసిడిఓజి కవిత, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## రుణాల విషయంలో ప్రభుత్వ వైఖరి వెల్లడించాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్

*ములుగు, జూన్ 27, ప్రభాతవార్త :*



గత ప్రభుత్వంలో మిగిలిన రుణాల విషయంలో కాంగ్రేస్ ప్రభుత్వం స్పష్టమైన వైఖరి వెల్లడించాలని సిపిఐ ములుగు జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇప్పటి వరకు ఉన్న రుణాలు మొత్తం రూ. 2 లక్షల వరకు మాఫీ చేస్తామని ప్రకటించడం జరిగింది. కానీ ప్రస్తుతం కేసిఆర్ ప్రభుత్వంలో మాఫీ కాకుండా మిగిలిన రుణాల పరిస్థితి ఎమిటీ, దాని మాఫీ ఉంటుందా లేదా అనే విషయంలో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు. దానికి కాంగ్రేస్ ప్రభుత్వం, నాయకులు స్పష్టంగా రైతులకు తెలియజేయాలని రవీందర్ తెలిపారు.

## రుణాల విషయంలో ప్రభుత్వ వైఖరి వెల్లడించాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్

*ములుగు, జూన్ 27, ప్రభాతవార్త :*



గత ప్రభుత్వంలో మిగిలిన రుణాల విషయంలో కాంగ్రేస్ ప్రభుత్వం స్పష్టమైన వైఖరి వెల్లడించాలని సిపిఐ ములుగు జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇప్పటి వరకు ఉన్న రుణాలు మొత్తం రూ. 2 లక్షల వరకు మాఫీ చేస్తామని ప్రకటించడం జరిగింది. కానీ ప్రస్తుతం కేసిఆర్ ప్రభుత్వంలో మాఫీ కాకుండా మిగిలిన రుణాల పరిస్థితి ఎమిటీ, దాని మాఫీ ఉంటుందా లేదా అనే విషయంలో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు. దానికి కాంగ్రేస్ ప్రభుత్వం, నాయకులు స్పష్టంగా రైతులకు తెలియజేయాలని రవీందర్ తెలిపారు.

## రాహుల్ రెడ్డి కుటుంబానికి ముంజాల పరామర్శ

*ములుగు, జూన్ 27, ప్రభాతవార్త :*

రైతు స్వరాజ్య వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బీరం రాము కుమారుడు బీరం రాహుల్ రెడ్డి ఇటీవల అకాల మరణం చెందగా ఆయన కుటుంబాన్ని ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్, టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ. జాఫర్, ములుగు జిల్లా సాధన సమితి ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాస్, సమ్మన్న, ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జూలై 7లోగా అమ్మ ఆదర్శపాఠశాలల పనుల పూర్తిచేయాలి

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, మిషన్ భగీరథ ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వే పనులను వేగవంతం చేసి సకాలంలో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంఎన్ఓలు, ఎంపీఓలు, ఏఈలతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 491 అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేయగా ఆ కమిటీల ద్వారా జిల్లా వ్యాప్తంగా మొత్తం 291ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను గుర్తించి పనులు చేపట్టగా వాటిలో 236బడుల్లో పూర్తిస్థాయిలో పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 55బడుల్లో 75శాతం పనులు పూర్తయ్యాయని, జిల్లా వ్యాప్తంగా 81శాతం పాఠవాలల్లో పనులు పూర్తయ్యాయని వివరించారు. ఈక్రమంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, మిగిలిన పాఠశాలల్లో మరమ్మతుల పనులను జూలై 7లోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం లింగాలఘణపురం మండలంలో 19పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారాగుర్తించగా మొత్తం జిల్లాలో ప్రథమంగా ఆ బడుల్లో వందశాతం పనులు పూర్తయిన నేపథ్యంలో మండల ఎంఎస్ఓ విష్ణుమూర్తి, ఎంపీడీవో జలంధర్‌రెడ్డి, ఏఈ పూర్ణచందర్, మండల



ప్రత్యేకాధికారి కెఆర్.లత లను కలెక్టర్ సత్కరించారు. అనంతరం మిషన్ భగీరథ కింద ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వేపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మిగతా నల్లా కనెక్షన్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి అలసత్వం తగదని, సర్వే పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే యాప్‌లో సంబంధించిన అన్ని వివరాలను సరైన విధంగా నమోదు చేయాలని సూచించారు. మిషన్ భగీరథ తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్త చర్యలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతీ మంగళవారం, శుక్రవారం డ్రై డే సందర్భంగా గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని, యాక్షన్‌ప్లాన్ రూపొందించాలని, గుడ్ గవర్నెన్స కింద సంబంధిత రిజిస్టర్‌లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. సమీక్షలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఈవో కె.రాము, డీఆర్‌డీఓ మొగులప్ప, సీపీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు నగరంలో సీఎం పర్యటన

## ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీపీ, ప్రజాప్రతినిధులు

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం వరంగల్ ఉమ్మడి జిల్లా పర్యటన భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి నేరుగా శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు హెలికాప్టర్ ద్వారా వరంగల్ టెక్స్‌టైల్ పార్క్‌కు చేరుకుంటారు. టెక్స్‌టైల్ పార్క్ సందర్శన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తారు. అక్కడి నుంచి పూర్వ సెంట్రల్ జైల్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని పరిశీలిస్తారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షిస్తారు. ఆతర్వాత ముఖ్యమంత్రి హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌కు చేరకుని వరంగల్ జిల్లా అభివృద్ధిపై మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్షిస్తారు.

**ఏర్పాట్ల పరిశీలన..**

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా వరంగల్ సీపీ అంబర్‌కిషోర్ ఝూ, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదదేవి, ముఖ్యమంత్రి వ్యక్తిగత



భద్రతాధికాలతో కలిసి గురువారం కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌ను సందర్శించారు. భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధికారులతో కలిసి ఏర్పాట్లును పరిశీలించారు. పరిశ్రమలు, పార్క్‌కు కేటాయించిన భూముల వివరాలతో కూడిన మ్యాప్‌తో పాటు హెలిప్యాడ్‌ను పరిశీలించారు. అలాగే వరంగల్ కలెక్టర్ సత్యశారదదేవి గురువారం జిల్లా కలెక్టరేట్‌లో సీఎం పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# సహకార సంఘాన్ని ప్రారంభించనున్న మంత్రి సీతక్క

*మంగపేట జూన్27, ప్రభాతవార్త*

మంగపేట మండలంలో నిర్మించిన రైతు సేవా సహకార సంఘం నూతన కార్యాయాన్ని గిరిజనాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క శుక్రవారం రోజు ఉదయం 8గంటలకు మంగపేట మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. మంగపేట మండల కేంద్రంలో నూతనంగా పీఏసిఎస్ నూతన భవనానికి ఎట్టకేలకు మోక్షం కలగనుంది. నిర్మాణం పూర్తై చాలా కాలం కావడం ఎన్నికల కోడ్ రావడంతో గత కొన్ని నెలలుగా ఈకాంప్లెక్స్ ప్రారంభానికి నోచుకో లేదు. శుక్రవారం ఉదయం మంత్రి ఈసీతక్క ప్రారంభించ ్నున్నారు. ఈమేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తు న్నారని పీఏసిఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్ తెలిపారు. ఈకార్యక్రమంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని రాష్ట్ర, జిల్లా, మండల, బ్లాక్ నాయకులు, రైతులు, ప్రజలు పాల్గోనాలని డైరెక్టర్ కోరారు.



# ఆపదలో అండగా ఉంటాం

## చెట్టుపల్లి శ్రీధర్ కుటుబాన్ని ఆదుకుంటాం

## ఆర్థిక సహాయం అందించిన సాంబశివరెడ్డి

*మంగపేట జూన్27, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ క్రియాశీలక కార్యకర్త చెట్టుపల్లి శ్రీధర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, అపన్న సమయంలో అండగా ఉంటామని జాతీయ మిర్చి టాస్ క్ ఫోర్స్ డైరెక్టర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాశిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం సాంబశివరెడ్డి స్థానిక నాయకులతో కలిసి శ్రీధర్ దశధిన కర్మకు హాజరై కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్క ఆదేశాలతో ప్రభుత్వం అందించే సంక్షేమ పధకాల్లో శ్రీధర్ కుటుంబాన్ని ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు. ఈరోజు మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గురువారం 10వేలు ఆర్థిక సహాయం, 50కేజీల బియ్యం శ్రీధర్ బార్య కోమలకు అందించారు. ఈకార్యక్రమంలో అకినేపల్లి మల్లారం గ్రామ కమిటీ అధ్యక్షులు షేక్ మోహీనొద్దిన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు నాశిరెడ్డి నాగిరెడ్డి, ధూళిపాళ్ళి బాలక్రిష్ణ, కటుకూరి శేషయ్య, లక్కి వెంకన్న, తొండపు సంజీవరెడ్డి, శెట్టిపల్లి తాతయ్య చౌదరి, వికాస్ అగ్రీ పౌండేషన్ డైరెక్టర్‌లు చెట్టుపల్లి తిరుపతిరావు, నేలపట్ల శేషారెడ్డి, జెడ్డి పూర్ణచందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన డీసీపీ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్‌ను డీసీపీ రాజమహేంద్రనాయక్ గురువారం సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసంద ర్భంగా పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. అక్కడ పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్ఐ డీసీపీకి వివరించారు. అనంతరం డీసీపీ అధికారులకు పలు సూచనలు చేస్తూ ప్రతీరోజు పోలీస్‌స్టేషన్‌ను పరి శుభ్రంగా ఉంచాలని, వారానికి ఒకసారి శ్రమదాన కార్యక్రమం నిర్వ హించా లని, ఎవరి వర్టికల్‌లో వారు సమర్థవంతంగా విధులు నిర్వ హించాలని ఎస్ఐకి సిబ్బందికి సూచించారు. సాంకేతికంగా ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో ఎన్ని అవగాహన కార్య క్రమాలు నిర్వహించారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామ పోలీస్ అధికారులు తరుచూ గ్రామాలను సందర్శించాలని, సైబర్‌క్రైం, ఆన్‌లైన్ మోసాలు, భరోసా సెంటర్, షీ టీమ్ గురించి అవగాహన కల్పించా లన్నారు. బ్లూకోట్స్, పెట్రోకార్స నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, డయల్ 100కాల్స్ వచ్చిన వెంటనే తక్షణం స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, సస్పెక్ట్‌లను ప్రతీరోజు తనిఖీ చేయాలని సూచించారు. అలాగే పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను గౌర వించాలని, వచ్చిన ఫిర్యాదును ఆన్‌లైన్‌లో ఎంట్రీచేసి వారి సమ స్యలను సావధానంగా వినాలని, అట్టి సమస్యలపై వారిని పై అధికా రులకు తెలియచేసి పరిష్కరించేందుకు కృషిచేయాలని, వారికి అవస రమైన తాగునీరు ఎల్లప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు. బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచరాదని ఎస్ఐ సతీష్‌కు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజు, యాదగిరి, నర్సి రెడ్డి, రాకేష్, జమాల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ

*ములుగు, జూన్ 27, ప్రభాతవార్త :*



అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల కలెక్టర్ పి. శ్రీజ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ మోడల్ స్కూల్ ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా సదరు పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

# ఇండియా టుడే సర్వేలో అత్యున్నత ర్యాంకు సాధించిన పింగిళి కళాశాల

## -సిబ్బందిని అభినందించిన హనుమకొండ ఎమ్మెల్యే

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*



వడ్డెపల్లి పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)కు దేశ వ్యాప్తంగా ఉన్నత విద్యా విభాగంలో ఇండియా టూడే నిర్వహించిన బెస్ట్ కాలేజేస్ ఆఫ్ ఇండియా సర్వేలో వివిధ విభాగాలలో టాప్ టెన్‌లో నిలిచిన పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలను హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కళాశాల సిబ్బందిని గురువారం అభినందించినట్లు కళాశాల ప్రొఫెసర్ చంద్రమౌళి ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న ప్రభుత్వ మహిళా కళాశాలకు ఇండియా టుడే సర్వేలో దేశంలోనే మొదటి పది ర్యాంకులలో గుర్తింపు గుర్తింపు తెచ్చినందుకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ చంద్రమౌళి కళాశాల సిబ్బందిని అభినందించారు.

# మెడికవర్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాక

**-మెడికవర్‌తో ఆరోగ్య రాజధానిగా వరంగల్ నగరం**

**-మెడికవర్ హాస్పిటల్ 23వ బ్రాంచ్ వరంగల్ నగరంలో**

**-తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాకు విస్తరిస్తూ అత్యాధునిక వైద్యం అందిస్తున్న మల్టీనేషనల్ హాస్పిటల్**

**-యూరోపియన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఏకైక హాస్పిటల్**

ప్రభాతవార్త-సుబేదారి:

హనుమకొండలోని హంటర్ రోడ్‌లో నూతనంగా నిర్మించిన యూరోపియన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నడిపిస్తున్న మెడికవర్ హాస్పిటల్‌ని




ప్రారంభించడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగరానికి విచ్చేస్తున్నారు. అదేవిధంగా తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రివర్యులు కొండ సురేఖ సీతక్కతో పాటు వేం నరేందర్ రెడ్డి మెడికవర్ హాస్పత్రి ప్రారంభోత్సవానికి వస్తున్నట్లు మెడికవర్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరికృష్ణ



తెలిపారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్ ఒక యూరోపియన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఏకైక హాస్పిటల్ అని మెడికవర్‌కి అంతర్జాతీయంగా మంచి గుర్తింపు కలిగిన హాస్పిటల్ మెడిక వరకు వివిధ దేశాల నుండి హోమం స్వీడన్ నైజీరియా హేమంత్ వంటి దేశాల నుండి వైద్యం కోసం వస్తుంటారని దేశవ్యాప్తంగా బ్రాంచీలు 22 బ్రాంచీలు ఉండి వరంగల్ నగరంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే మెడికవర్ హాస్పిటల్‌తో వరంగల్ నగరం ఆరోగ్య రాజధానిగా మారబోతుందని ఈ హాస్పిటల్ 23వ బ్రాంచ్‌ను వరంగల్ నగర నడి ఒడ్డున నిర్మించడం చాలా సంతోషంగా ఉందని నిష్ణాతులైన అనుభవజ్ఞులైన వైద్యులచే నడపబడుతుందని ఈ హాస్పిటల్ 300 పడక గదులు ఉండి ఓపి సౌకర్యంతో పాటు కిడ్నీ, గుండె, బ్రెయిన్ వంటి సున్నితమైన వ్యాధులకు చికిత్స అందిస్తారని సిటీ స్కాన్ డయాలసిస్ కీమోథెరపి వంటి అత్యాధునిక యాంత్రాలతో వైద్యం చేయబడుతుందని ఈ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ ఈహెచ్ఎస్, జెహెచ్ఎస్ వంటి సౌకర్యాలు కూడా అందుబాటులోకి వస్తాయని అన్ని విధాల మెడికల్ కవరేజీలు కలిగి ఉండి ఉమ్మడి వరంగల్ జిల్లాకు మెడికవర్ హాస్పిటల్ తలమానికంగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నమ్రతా కుబేర్ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ సిద్దారెడ్డి, టెక్నికల్ హెడ్ మహేష్, బిజినెస్ హెడ్‌తో పాటు మెడికవర్ గ్రూప్ సిబ్బంది పాల్గొన్నారు.

# నీట్ పరీక్షను రద్దుచేసి తిరిగి నిర్వహించాలి

**-తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ**

హన్మకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:

నీట్ పరీక్షను టెస్టింగ్ ఏజెన్సీ సంస్థను రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా గురువరాం వరంగల్, హనుమకొండ జిల్లా వాఖలు సంయుక్తంగా అంబేద్కర్ సెంటర్‌లో నిరసన ప్రదర్శనను చేపట్టారు. ఈ నిరసన ప్రదర్శనకు ముఖ్యఅతిధిగా హాజరైన తెలంగ్ సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.లింగారెడ్డి మాట్లాడుతూ.. నీట్ పరీక్షను రద్దుచేసి తిరిగి పరీక్షను నిర్వహించానలి, అదేవిధంగా నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్‌ను ముందే రద్దు చేయడం లాంటి ఘటనలు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల వల్ల కలిగే నష్టాలను దృష్టిలో ఉంచుకొని వాటిని రద్దు చేయాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో



టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నేబోయిన తిరుపతి, డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ.శ్రీనివాసరెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.భోగేశ్వర, ప్రజా సంఘాల నాయకులు సోమ రామ్మూర్తి, హన్మకొండ జిల్లా తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ బాధ్యులు కే.శ్రీనివాస్, జి.సత్యనారాయణ, ఎం.రఘుపతి, కే.భారతి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం మా డివిజన్‌కు రావడం హర్షణీయం

**-31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు**

వరంగల్,ప్రభాతవార్త:

వరంగల్ జిల్లా అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశ కార్యక్రమానికి తొలిసారి మా 31వ డివిజన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం హర్షనీయమని స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు అన్నారు. సీఎం పర్యటనలో భాగంగా హంటర్ రోడ్‌లోని మెడి కవర్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా గురువరాం స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు మెడికవర్ హాస్పిటల్‌ను సందర్శించారు. హాస్పిటల్ ఇన్చార్జిలతో మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఓరుగల్లులోనే ఇలాంటి హాస్పిటల్ నిర్మాణం జరగడం, హంటర్ రోడ్‌లోని మా డివిజన్‌లో ఉండడం చాలా సంతోషకరమని, అన్ని



వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా హాస్పిటల్‌ను తీర్చిదిద్దాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త కాసం నమశ్శివాయ, డాక్టర్ దుర్గేష్, అర్చన, హాస్పిటల్ మనేజర్ సిద్ధేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన సెంట్రల్ జోన్ డీసీపీ

వరంగల్,ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని సెంట్రల్ జోన్ నూతన డీసీపీగా బాధ్యతలు చేపట్టిన షేక్ సలీమా గురువారం వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూను వరంగలన పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



## సీఎం రేవంత్‌రెడ్డి రాక సందర్భంగా హనుమకొండ నగరంలో భారీగా ఫ్లెక్సీ కటౌట్లు

ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండలోని కలెక్టరేట్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం ఫ్లెక్సీలను భారీగా ఏర్పాటు చేవారు. శుక్రవారం రోజు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా హనుమకొండ వరంగల్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుబేదారిలోని అమరవీరుల స్థూపం నుండి కలెక్టరేట్ మీదుగా భారీ ఫ్లెక్సీలు కటౌట్లను ఏర్పాటు ఏసి మన వరంగల్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్నారు.




## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరుపై సీఎం చొరవ చూపాలి

**-కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్**

వరంగల్,ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా, అన్ని జిల్లా కేంద్రాలలో గత రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూంలు కట్టించి పేదవారికి పక్కా ఇలు సౌకర్యం కల్పించాలని లక్ష్యంతో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిధిలావస్థకు చేరుతున్నాయని, వాటిని వెంటనే ఇల్లు లేని పేదవారికి ఇవ్వాలని, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి మందసంపత్ డిమాండ్ చేశారు. గురువారం కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలు సమస్యలపై కరపత్రం విడుదల చేశారు. నేటి హనుమకొండ జిల్లా ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అర్హులైన దళితులకు, పేదలకి నిర్మించిన అంబేద్కర్ నగర్ డబుల్ బెడ్ రూమ్‌లోని మంజూరు చేయడం కోసం చర్యలు చేపట్టాలని, వెంటనే నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్ధిదారునికి ఇండ్ల పంపిణీ చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ చేసింది.

## ప్రైవేటు ఆసుపత్రులను ప్రోత్సహించవద్దు

**-ప్రభుత్వ హాస్పిటల్లో సౌకర్యాలు కల్పించాలి**

వరంగల్,ప్రభాతవార్త:




వైద్యం పేరుతో ప్రజలను దోచుకుంటున్న ప్రైవేటు హాస్పటల్‌లను, ప్రభుత్వం ప్రోత్స హించొద్దని, ప్రభుత్వ హాస్పిటల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ రాంనగర్‌లో సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా తిరుపతి మాట్లాడారు. ప్రజలను దోచుకునే ప్రైవేటు హాస్పటలను ప్రారంభించడం అంటే వారి దోపిడిని ప్రోత్సహించినట్లే అవుతుందని, ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు ప్రైవేటు హాస్పిటల వ్యాపారం ప్రశ్నించాలి తప్ప వారికి అనుకూలంగా వ్యవహరించ కూడదని అన్నారు. ప్రభుత్వ హాస్పటల్‌ను ప్రోత్సహించాలని, ప్రైవేట్ హాస్పిటల్లో ప్రమయాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోమల కిషోర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

వరంగల్,ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, ముఖ్యమంత్రి వ్యక్తి భద్రతాధికారులతో కలిసి కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్ సందర్శించి భత్ర ఏర్పాట్లను పరిశీలించారు.



# ఎమ్మెల్యే నాయిని ని కలిసిన కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 27 (ప్రభాతవార్త) :*



కేయూలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌కి తక్షణమే స్కేల్‌ను అమలు చేస్తూ రెగ్యులర్ చేయాలని కోరుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కేయూ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొ.జేఏసీ నేతలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కలిసారు. శుక్రవారం వరంగల్ పర్యటనకు విచ్చేస్తున్న సీఎం దృష్టికి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను తీసుకపోవాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేశారని తెలిపారు. ఈసందర్భంగా నేతలుమాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం యూనివర్శిటీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, డిగ్రీ, జూనియర్ కళాశాల అధ్యాపకులను రెగ్యులర్‌చేసి వివిధ రాష్ట్రాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ అన్ని విద్యార్హతలు కలిగి విద్యాబోధన చేస్తున్నారని, కనీసం వారికి పేస్కేల్స్‌ను కూడా అమలు చేయడం లేదని, ఇప్పటికైనా సీఎం ఈవిషయంపై దృష్టిపెట్టి సమస్యను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే బాధ్యత తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. కేయూసీటీఏ జాక్ నాయకులు డా.పి.కర్నాకర్‌రావు, డా.ప్రవీణ్, డా.చిర్రరాజు, డా.ఓ.రవీందర్, డా.ఫిరోజ్‌పాషా, డా.జితేందర్, సాదురాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం



## బీజెవైఎం జిల్లా కార్యదర్శిగా రాణాప్రతాప్ చారి

*పాలకుర్తి, జూన్ 27 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన కట్కామోజు రాణా ప్రతాప్‌చారి బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ జనగామ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి, బీజెవైఎం జిల్లా అధ్యక్షుడు జంగా రాజవేంకట నర్సింహరెడ్డి, లేగ రామ్మోహన్‌రెడ్డి, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, దొంగరి మహేందర్, మండల అధ్యక్షుడు దుంపల సంపత్, మాజీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్‌గౌడ్, బీజెవైఎం పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ ఎనగందుల శ్రవణ్‌కు ధన్యవాదాలు తెలియచేశారు.పాలకుర్తిమండలంలో గ్రామ గ్రామాన బీజెవైఎం బలోపేతానికి కృషిచేస్తానని తెలిపారు.

## జడ్చర్ల ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలకు నిరసన

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఎంఆర్‌ఐ వెంకటరెడ్డిపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలంగాణ రెవెన్యూ నాన్‌గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాసరావు తెలిపారు. గురువారం తెలంగాణ రెవెన్యూ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు తెలంగాణ రెవెన్యూ నాన్‌గెజిటెడ్ అసోసియేషన్ బచ్చన్నపేట రెవెన్యూ ఉద్యోగులు తహసీల్దార్ విశాలాక్షికి వినతిపత్రం అందించి తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాలనగర్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న వెంకటరెడ్డిని ఈనెల 23న ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపే చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు ఇచ్చినస్పెండ్ చేయించడం అధికారిని ఇబ్బందులకు గురిచేయడంపట్ల తెలంగాణ రెవెన్యూ నాన్‌గెజిటెడ్ అసోసియేషన్ ఉద్యోగులం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.



## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 27 (ప్రభాతవార్త) :*



రాష్ట్ర వ్యాప్తంగా 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేసేవిధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకపోవాలని చెప్పి గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజును తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. అంతకుముందుగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్టీప్రసాద్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ శ్రీధర్‌రావు, డాక్టర్‌సాయిచరణ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ చీకటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జయముఖి కళాశాల ప్రొఫెసర్ గౌతమికి డాక్టరేట్

*చెన్నారావుపేట, జూన్ 27, (ప్రభాతవార్త)*



జయ ముఖి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్ అటానమస్ కాలేజ్ నర్సంపేట జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ శిరంశెట్టి గౌతమి మంగళవారం డాక్టరేట్ అందు కున్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఇంప్రూవ్డ్ బీఈఆర్‌టీ అల్గోరిథం ఫర్ సెంటిమెంట్ అనాలిసిస్ అంశంపై ఆమె సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ వచించదని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.జానకి గౌతమిని అభినందించారు. వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీర్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ నాగరత్న పి హెగ్డే పర్యవేక్షణలో పిహెచ్‌డి పూర్తి చేశారని కళాశాల యాజమాన్యం డాక్టరేట్ పొందిన గౌతమిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జానకి, కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసర్‌రావు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్‌బాపూజీ రాష్ట్ర అవార్డునకు దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, జూన్ 27 (ప్రభాతవార్త) :*

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారులకు కొండ లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డునకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జనగామ చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకులు చౌడేశ్వరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనగామ జిల్లాలోని చేనేత కళాకారులు ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారులకు కొండ లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డునకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డులు చేనేత కళాకారులకు, చేనేత డిజైనర్లకు వారి వృత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అవార్డు గ్రహీతలకు రూ. 25వేల నగదు, చేనేత శాలువా మెమెంటో, మెరిట్ సర్టిఫికెట్‌తో సత్కరించడం జరుగుతుందన్నారు. చేనేత కళాకారులు 2023, డిసెంబరు 31నాటికి 30సంవత్సరాల వయసు కలిగి చేనేతరంగంలో పదిసంవత్సరాలకు తగ్గకుండా అనుభవం కలిగి ఉండాలని, చేనేత డిజైనర్లు 25సంవత్సరాల వయసు కలిగి చేనేత డిజైన్స్ రంగంలో ఐదుసంవత్సరాలు తగ్గకుండా అనుభవం కలిగి ఉండాలని కోరారు. పై అర్హతలు కలిగిన ఔత్సాహికులు నిర్ణీత దరఖాస్తు ఫారం నింపి చేనేత, జౌళిశాఖ జనగామ వారి కార్యాలయంలో జూలై 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఫారం, ఇతర వివరాల కొరకు సహాయ సంచాలకులు చేనేత జౌళిశాఖ జనగామ కార్యాలయం సంప్రదించాలని పేర్కొన్నారు.

## మండలపరిషత్ నిధులపై వెంటనే ప్రత్యేకసమవేశం నిర్వహించాలి

*చిల్పూరు, జూన్ 27 (ప్రభాతవార్త) :*



మండలపరిషత్ నిధులపై వెంటనే ప్రత్యేకసమవేశం నిర్వహించాలని వెంకటాద్రిపేట వెంకటేశ్వర్లపల్లి ఎంపీటీసీ ఎన్నకూస కుమార్ తెలిపారు. చిల్పూరు మండలకేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత సర్వసభ్య సమావేశంలో మండలంలో గత నాలుగున్నర సంవత్సరాలుగా వచ్చిన నిధుల వివరాలు, ఖర్చులు సంబంధించి న వివరాలు అడిగినా పదిహేను రోజుల్లో ఇస్తామని చెప్పి రెండునెలలైనా ఇప్పటివరకు అధికారులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అంతేకాకుండా ఇంకో నాలుగు రోజుల్లో ఎంపీటీసీల పదవీకాలం పూర్తి కావసుతన్న మండలంలో 2023-24సంవత్సర కాలంలో వచ్చిన నిధులు ఇప్పటివరకు ఎంపీటీసీలను ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వచ్చిన బడ్జెట్‌ను అన్ని గ్రామాలకు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఇప్పటివరకు దాదాపు 20లక్షల రూపాయల వరకు మండలపరిషత్ నిధులు ఉన్నప్పటికీ గ్రామాల్లో కనీసం చిన్న చిన్న పనులు అయినా చేయలేని పరిస్థితి అధికారుల నిర్లక్ష్యంతో ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకునే విధంగా రూపాయలను అన్ని గ్రామపంచాయతీలకు ఇచ్చేవిధంగా అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు. లేనిచో సోమవారం రోజు మండల కార్యాలయం ముందు నిరసన తెలుపుతానని హెచ్చరించారు.

## శ్రీసోమేశ్వర ఆలయంలో డీఎఫ్ఓ పూజలు

*పాలకుర్తి, జూన్ 27 (ప్రభాతవార్త) :*



పాల కుర్తి మండలకేంద్రంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జనగామ జిల్లా అటవీశాఖ అధికారి లావణ్య కుటుంబ సభ్యులతో కలిసి గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందచేశారు. ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

**-మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**

*నర్సంపేట,జూన్ 27, ప్రభాతవార్త*

కార్యకర్తల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందస్తు చూపుతో కార్యకర్తల కుటుంబాల్లో ఏదైనా జరగరానిది జరిగితే వారి కుటుంబ సంక్షేమంపై ప్రభావం పడొద్దని, పార్టీలో సాధారణ సభ్యత్వం అయినా, క్రియాశీల సభ్యత్వమైన సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసాను కల్పించడం జరుగుతుందని అన్నారు. పార్టీపరంగా కార్యకర్తల సంక్షేమ విషయంలో సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ. 2లక్షల ఇన్సూరెన్స్ చెల్లించడంలో బిఆర్ఎస్ పార్టీ భారతదేశంలోనే ముందు వరుసలో ఉందన్నారు. అందులో భాగంగా ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన నర్సంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన జినుకల నాగరాజు అదేవిధంగా దుగ్గొండి మండలం పోనకల్ గ్రామానికి చెందిన మైనాల బాబురావుల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ద్వారా మంజూరైన రూ. 4 లక్షల (ఒక్కో కుటుంబానికి రూ. 2లక్షల చొప్పున) చెక్కులను గురువారం వారికి నల్లబెల్లి మండలంలోని పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగిందన్నారు. ఎలాంటి పైరవి లేకుండా కేవలం సభ్యత్వం తీసుకున్నటువంటి, అన్ని కులాలకు చెందిన కార్యకర్తలకు లాభం పొందే విధంగా ఈ పథకాన్ని రూపకల్పిన చేయడం జరిగిందన్నారు. పార్టీ ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ వచ్చేనెల ఆగస్టు దరకు పొడిగింపు చేయడం జరిగిందన్నారు.



చెక్కులను అందుకున్న లబ్దిదారులు గౌరవ కేసీఆర్‌కి, మాజీ ఎమ్మెల్యే పెద్దికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, సుకినే రాజేశ్వర్ రావు, ఎంపిటిసిలు జగన్, మాజీ సర్పంచ్‌లు కొడారి రవి, వెంకన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిళి, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు వంగేటి అశోక్, కొమాండ్ల గోపాల్ రెడ్డి, ఈర్ల నర్సింహ రాములు తదితరులు పాల్గొన్నారు.




**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## నీట్ పేపర్ లీకేజ్‌పై నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించాలి

*నర్సంపేట,జూన్ 27, ప్రభాతవార్త*



నీట్ పేపర్ లీకేజ్‌పై నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించాలని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. గురువారం నర్సంపేటలోని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్‌పై ప్రస్తుతం పార్లమెంట్లో చర్చ నిర్వహించి నీట్ అవకతవకలపై మోదీ సమాధానమివ్వాలని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా పట్టించుకొని కేంద్రం నీట్ పేపర్ లీకేజ్‌కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలన్నారు. మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు, విద్యార్థులకు సంజాయిషీ చెప్పాలన్నారు. నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాంను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలన్నారు. కోచింగ్ సెంటర్ల పేరుతో, కన్సల్టెన్సీల పేరుతో పెపర్ లీకేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అనుమతులు రద్దు చేయాలన్నారు. పేపర్ లీకేజ్‌కి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అధికార్లను సర్వీస్ నుండి రిమూవ్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నర్సంపేట డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్, రవి, ఏఐకెఎంఎస్ డివిజన్ అధ్యక్షులు గట్టి కృష్ణ, నాయకులు భోగి సారంగపాణి, పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆట పాటలతో చదువు ఆనందాల హరివిల్లు

*నల్లబెల్లి, జూన్ 27, ప్రభాతవార్త*



బాల్యదశ నుండి పిల్లలను ఆటపాటలతో చదివిస్తే వారి ఉజ్వల భవిష్యత్ ఆనందాల హరివిల్లుగా విరజిల్లుతుందని ఎంపిడివో నర్సింహమూర్తి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో గురువారం అంగన్‌వాడి ఉపాధ్యాయురాళ్లకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపిడివో మాట్లాడుతూ ప్రతి బాలబాలికలపై అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక దృష్టి పెట్టి ఉచిత పాఠశాలకు సంబంధించిన విషయాలను అవగాహన కల్పించాలన్నారు. బాలబాలికలతో పాటు వారి తల్లిదండ్రులకు సైతం ఈ ఉచిత పాఠశాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండేవిధంగా అంగన్వాడీ టీచర్లు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో శ్రీదేవి, సూపర్‌వైజర్లు ఝాన్సీ రాణి, రమ పాల్గొని అంగన్వాడీ ఉపాధ్యాయురాళ్లకు మొదటి రోజు శిక్షణ ఇచ్చారు.

## నకిలీ ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

*దుగ్గొండి, జూన్ 27, ప్రభాతవార్త*

నకిలీ ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నర్సంపేట ఏడిఏ నగేష్ అన్నారు. మండలంలోని వెంకటాపురం మహ్మదాపురం, లక్ష్మీపురం, మండల కేంద్రం గ్రామాల్లో గురువారం ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ముందుగా స్టాక్ రిజిస్టర్ రశీదు పుస్తకాలను, ఎరువుల పురుగు మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులను కొనుగోలు చేసే రైతులకు బిల్లులు తప్పకుండా ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అధిక ధరలకు అమ్మితే లైసెన్స్‌లు రద్దు చేస్తామన్నారు. అనంతరం వానాకాలం సీజన్‌కు సంబంధించిన అంశాలపై సమావేశం జరిగింది. ప్రతి రైతు తమ సాగుభూమిలో పండిస్తున్న పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఏఈవోలు హనువ ంతు, విశ్వశాంతి, మధు, రాజేష్, సీఈవో బిక్షపతి, పాల్గొన్నారు.



## అవార్డు గ్రహీతను సన్మానించిన పాత్రికేయులు

**-అభినంధించిన ఎస్ఐ మహేందర్**

*నెక్కొండ, జూన్ 27, ప్రభాతవార్త*



గ్రామస్థాయిలో పుట్టి పెరిగినప్పటికి పట్టుదలతో ఆధ్యాత్మిక, వేద జ్యోతిష రంగాలలో ముందుకు సాగుతూ నెక్కొండకు చెందిన బూరుగుపల్లి శ్రవణ్‌శాస్త్రీ ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు అందుకోవడం గర్వకారణమని నెక్కొండ ఎస్ఐ మహేందర్ అన్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు గ్రహీత శ్రవణ్‌శాస్త్రీని పాత్రికేయులు ఘనంగా సన్మానించారు. బొకే, మెమొంటోలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ ముఖ్య అతిథిగా హాజరై శ్రవణ్‌శాస్త్రికి బొకె అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. దక్షిణాధి కంటే ఉత్తర భారతంలో వేద జ్యోతిషానికి అధిక ప్రాచుర్యం ఉందని గుర్తు చేశారు. ఉత్తరాధి వారితో తెలంగాణ వాసులు పోటిపడి ముందుకు సాగడం అభినందనీయ మన్నారు. వేద జ్యోతిషంలో పరిశోధనలు అరుదుగా సాగుతున్నాయని, వేద విద్య పండిత పాములకు మరింత చేరువ కావాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బివియన్ శాస్త్రీ, గౌరవ అధ్యక్షుడు గిరగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మునిగె ప్రభాకర్, కోశాధికారి రామారపు రాము, సంయుక్త కార్యదర్శులు సంగని మధు, ఎలికట్టే శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, పలుసం పూర్ణచందర్, శ్యామన, హేమచందర్, శ్రీనివాస్, సురేష్, అశోక్, సైదులు రాజనారాయణ, అరుణ్, గందే రాజు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారావుపేట గ్రామంలో శతాధిక వృద్ధురాలు మృతి

*ఖానాపురం, జూన్ 27, ప్రభాతవార్త*

మండలంలోని దర్మరావుపేట గ్రామంలో శతాధిక వృద్ధురాలు బొమ్మగాని వీరలక్ష్మి(106) సంవత్సరాలు మృతిచెందారు. వారి కుటుంబం నిరుపేద వారు కావడంతో దహన సంస్కారాలకు డబ్బులు లేని కారణంగా గ్రామంలో ఉన్న విలేజ్ డెవలప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో గ్రామ యువజన సంఘాల, యువత సహకారంతో విరాళాలు సేకరించి రూ. 20వేలు దహన సంస్కారాల కొరకై సేకరించి వారి కుటుంబ సభ్యులకు అందించారు. నగదు విరాళంతో పాటుగా 25 కేజీల బియ్యం, స్వర్గారోహణ రథంలో శవయాత్ర ఉచిత సౌకర్యం విలేజ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో కల్పించారు. సకాలంలో స్పందించి సహకరించిన విలేజ్ డెవలప్మెంట్ సొసైటి, గ్రామ యువజన సంఘాలకు, యువతకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. విలేజ్ డెవలప్మెంట్ సొసైటి కమిటీ బాధ్యులు కూస కుమారస్వామి, కత్తాల వెంకటేశ్వర్‌రావు, మాడరాజు వెంకన్న, పోతరాజు కర్ణాకర్, చెంచల లక్ష్మీనారాయణ, మేడి నర్సయ్య, తండ గుట్టయ్యతో పాటు గ్రామంలోని అన్ని యువజన సంఘాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

*నెక్కొండ, జూన్ 27, ప్రభాతవార్త*



మండలంలోని చెరువు ముందరితండా, కున్సోతు తండాలలో ఎక్సైజ్, పోలీసుల అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి పలువురిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐలు నరేష్‌రెడ్డి, రమేష్, చందర్, నాగయ్యలు తెలిపారు. ఈ దాడుల్లో 36 లీటర్ల నాటు సారా, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా నాటుసారా తయారీ కొరకు నానబెట్టిన 1200 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐలు నరేష్‌రెడ్డి, రమేష్, చందర్, నాగయ్య, నెక్కొండ ఎస్ఐ మహేందర్, ఎక్సైజ్ ఎస్ఐ శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*నల్లబెల్లి, జూన్ 27, ప్రభాతవార్త*

ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన వీర్ల వైష్ణవి, భర్త వేదింపులు తాలలేక ఇటీవల ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబంతో పాటు మండల కేంద్రానికి చెందిన సలేంద్ర రామ్మూర్తి అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించడంతో పాటు ఆ కుటుంబాలకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అనంతరం నల్లబెల్లి మాజీ జడ్పిటిసి బానోతు హరినాథ్‌సింగ్ ఇటీవల అనారోగ్యంతో శస్త్ర చికిత్స చేయించుకొని మండలంలోని అరువయ్యపల్లి గ్రామానికి తిరిగి రావడంతో పరామర్శించడంతో పాటు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంబరాలు చేసుకున్న ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్

*భూపాలపల్లి రూరల్, జూన్ 27, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక థియేటర్‌లో ప్రభాస్ హీరోగా నటించిన కల్కి 2898ఏడి సినిమా విడుదల నేపథ్యంలో ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పిప్పాల రాజేందర్, సభ్యులు బౌతు రమేష్, బండారి లోకేష్ యాదవ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్ అందిస్తున్న సేవలపై అవగాహన

*భూపాలపల్లి రూరల్, జూన్ 27, ప్రభాతవార్త*




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర మహిళల భద్రతపై షీటీం అందిస్తున్న సేవలపై సంబంధిత పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని ఈసందర్భంగా వారు కోరారు. ప్రతి ఒక్కరి దగ్గర మొబైల్ ఫోన్ ఉంటుందని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే 19302కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. మనకు తెలియని లోన్ యాప్స్ ద్వారా లోన్స్ తీసుకోకూడదని మరియు డ్రగ్స్ మత్తు పానీయాలకు అలవాటు పడకూడదని ఈసందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ సాజిద్ ఖలీ, ఉమెన్ పీసీ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

## -జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్

*కాటారం, జూన్ 27, ప్రభాతవార్త*

కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ట్రైబల్ వేల్ఫేర్ బాలికల గురుకులంలో ఎన్‌డిడి మాఫ్ ఆఫ్ డేను నిర్వహించారు. 20న ఎన్‌డిడి నూలి పురుగుల దినోత్సవంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందని తెలిపారు. 1సంవత్సరం పిల్లల నుండి మొదలుకొని 10సంవత్సరాల పిల్లల వరకు వేయడం జరిగిందన్నారు. దీనినే మాఫ్ ఆఫ్ డే అని అంటారని, కడుపులో పిల్లలకు నులి పురుగులు ఉండడం వల్ల పిల్లలకు ఎదుగుదల ఉండదని, ఆకలిగా ఉండదని, కడుపు నొప్పిగా ఉంటుందని, రక్తహీనత కూడా చాలా తక్కువగా ఉంటుందన్నారు. చదువు పట్ల శ్రద్ధ శక్తులు తగ్గుతాయని, ఆటపాటల్లో కూడా వాళ్ళు హుషారు చూపలేక పోతారన్నారు. కావున ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, కాటారం పిహెచ్‌సి వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక, హెల్త్ సూపర్ వైజర్ పద్మావతి, ఏఎన్‌ఎం జే.శ్యామల, ఆశాలు పాల్గొన్నారు.



# ఆల్బెండజోల్ మాత్రలతో పిల్లలకు ఆరోగ్యం

## -శారీరకంగా బలంగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారు

## -కేంబ్రిడ్జి పాఠశాలలో విద్యార్థులకు మాత్రల పంపిణీ

*కాటారం, జూన్ 27, ప్రభాతవార్త*



నులిపురుగుల నివారణ కోసం పిల్లలకు ఆల్బెండజోన్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని, తద్వారా శారీరకంగా బలంగా ఉండి చదువులో రాణిస్తారని పేర్కొన్నారు. గురువారం కాటారం మండలకేంద్రంలోని కేంబ్రిడ్జి ప్రయివేట్ పాఠశాలలో ఈనెల 20న జాతీయ నులిపురుగుల దినోత్సవంలో భాగంగా మాత్రలు వేసుకోకుండా మిస్ అయిన విద్యార్థులకు గురువారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక ఆదేశాల మేరకు స్థానిక ఆశా కార్యకర్త రాజేశ్వరి ఆధ్వర్యంలో మాత్రలను వేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కేంబ్రిడ్జి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టును ధిక్కరిస్తే నాన్ బెయిలబుల్ వారెంట్లు

## -చిట్యాల సిఐ దగ్గు మల్లేష్

*చిట్యాల, జూన్ 27, ప్రభాతవార్త*





కోర్టుల వాయిదాలను ధిక్కరిస్తే నాన్ బేయిలబుల్ వారెంట్లు తప్పవని సిఐ దగ్గు మల్లేష్ హెచ్చరించారు. ఈమేరకు చిట్యాల సర్కిల్ పరిధిలోని చిట్యాల, మొగుళ్లపల్లి, రేగొండ, టేకుమట్ల, గణపురం మండలాల్లోని 33మందిని గుర్తించి కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు, డిఎస్పీ సంపత్ రావు ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో ఉండి, కోర్టు ఆదేశాలను ధిక్కరించిన వారిని భూపాలపల్లి జిల్లా కోర్టు మేజిస్ట్రేట్ రామచంద్రారావు ముందు హాజరు పరిచి, వారి ఆదేశాల మేరకు ఖమ్మం జైలుకు తరలించినట్లు తెలిపారు. 33మందిపై కోర్టు ధిక్కరణ కేసు కింద నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి జైలుకు తరలించినట్లు తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న చిట్యాల సిఐ దగ్గు మల్లేష్, ఎస్సైలు శ్రావణ్ కుమార్, సాంభమూర్తి, రవి కుమార్, అశోక్, ప్రసాద్‌లను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించినట్లు సీఐ తెలిపారు.

# ఇసుక జీరో అక్రమాలు లేవు : ఎస్ఐ

*మంగపేట జూన్27, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని గ్రామాల్లో నడుస్తున్న ఇసుక క్వారీల్లో ఎటువంటి అక్రమాలు జరగడం లేదని, జీరో దందాలు చేయడం లేదని మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొంత మంది లారీ డ్రైవర్‌లు అత్యాశతో ఇసుకను ఓవర్‌లోడ్ చేసుకుని రోడ్‌ను డ్యామేజ్ చేస్తున్న లారీలపై పోలీసులు చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ సూరి పేర్కొన్నారు.

ములుగు జిల్లా మంగపేట మండల పరిధిలోని ఇసుక క్వారీల్లో ఎటువంటి అక్రమ రవాణా జరగడం లేదని కేవలం కొంత మంది లారీ డ్రైవర్లు అత్యాశతో ఓవర్‌లోడ్‌తో వెళ్ళుతూ రోడ్డును డ్యామేజ్ చేస్తున్న లారీలపై ములుగు ఎస్పీ ఆదేశాల మేరకు మంగపేట ఎస్పీ పరిధిలోనే ఇప్పటి వరకు 15కేసుల్లో 25లారీలను సీజ్ చేసి మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించడం జరిగిందని కావున ఇసుక వ్యాపారం చేసే వారు సరైన పద్దతుల్లో వ్యాపారం చేసుకోవాలని పరిమితికి మించి ఇసుక రవాణా చేయ వద్దని ఆయన హెచ్చరించారు. మండలంలోని ఏక్వారీలోనైనా అక్రమాలు జరిగితే మంగపేట పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

**జయశంకర్ వార్త**

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# విద్యుత్ షాక్‌తో జెర్సీ ఆవుల మృతి

## -రైతుకు రూ.5లక్షల భారీ నష్టం

*మల్హర్‌రావు, జూన్ 27, ప్రభాతవార్త*



మండలంలోని ఎడ్లపల్లి గ్రామ శివారులో మేత కోసం పంట పొలాల్లోకి వెళ్లిన కొండంపేట గ్రామానికి చెందిన తెప్పల మధుసూదన్‌కి చెందిన నాలుగు జెర్సీ ఆవులు, ఒక ఎద్దు పంట పొలాల్లో మేత మేస్తుండగా విద్యుత్ తీగలు తెగి పశువులపై పడిపోవడంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన పశువుల విలువ సుమారు రూ.5లక్షల వరకు ఉంటుందని, భారీగా నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని తెప్పల మధుసూదన్ కోరాడు. సంఘటన స్థలాన్ని ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.

# సోమవారం నుండి తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణీ

## -గణపురం తహశీల్దార్ మురళీధర్ రావు

*గణపురం, జూన్ 27, ప్రభాతవార్త*



మండలంలోని భూసంబంధిత సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం గణపురం తహశీల్దార్ కార్యాలయంలో వచ్చే సోమవారం నుండి ఉదయం 10:30నిమిషాలకి ప్రజావాణి కార్య క్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగిందని గణపురం తహశీల్దార్ మురళీధర్‌రావు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాలతో వచ్చే సోమవారం నుండి ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంతో పాటు తహశీల్దార్ కార్యాలయంలో కూడా ప్రజావాణి నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. మండల ప్రజలు ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు.

# వైస్ ఛాన్సలర్‌ను విధుల నుండి తొలగించాలి

## -ఎస్ఎఫ్ఐ డిమాండ్

*భూపాలపల్లి రూరల్, జూన్ 27, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భారతీయ విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైసన ఛాన్సలర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు కుమ్మరి రాజు మాట్లాడుతూ..హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కార్యదర్శితో పాటు నలుగురు నాయకులపై సస్పెన్షన్ చేసి జరిమానా విధియడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. తక్షణమే వీసీని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు స్వామి, చందు, శివ, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.



# విత్తన ఎంపిక రైతుకు అగ్నిపరీక్ష

**-ప్రైవేట్ వ్యాపారులకు వరం**

**-సన్నదొడ్డు రకాలపై సందిగ్ధత**

మరిపెడ,జూన్27,(ప్రభాతవార్త)

మండల రైతులకు ఖరీఫ్ సీజన్లో విత్తనాల ఎంపిక ఒక సవాలుగా మారింది. మండల వ్యవసాయ శాఖ ప్రణాళికలు తయారుచేసినా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఈ ఏడాది మండల వ్యాప్తంగా అత్యధికంగా వరిసాగు చేస్తున్నారు. ప్రస్తుతం వరిసాగు చేసే రైతులు వరి నారుమల్లు సిద్ధం చేసుకున్నారు. విత్తనాల కోసం నానా తంటాలు పడుతున్నారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాల విత్తనాలు ప్రభుత్వం రైతులకు అందుబాటులోకి తేవడంలేదు. విత్తనాలకు లోటులేదని ప్రభుత్వం చెబుతున్నా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. దీంతో రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. మంచి దిగుబడి వస్తాయన్న గంపెడు ఆశతో రైతులు మార్కెట్లో వచ్చే కొత్త విత్తనాల కొనుగోలు వైపు మొగ్గుచూపుతున్నారు. వాటి కోసం దూర ప్రాంతాలకు ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, సూర్యాపేట ఇతర జిల్లాల నుండి తెచ్చుకుంటున్నారు. నాణ్యమైన విత్తనాల ఎంపిక రైతులకు సవాలుగా మారింది.




-ప్రైవేట్ వ్యాపారులకు వరం

వ్యవసాయశాఖ రైతులకు విత్తన ఎంపికపై సరైన అవగాహన కల్పించలేదని మండలంలోని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో రైతులకు విత్తన ఎంపికలో సందిగ్ధత నెలకొంది. గతంలో ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి నష్టపోయిన రైతులు ఉన్నారు. అయినా కాని రైతులు ప్రైవేట్ వ్యాపారులను నమ్మకతప్పడం లేదు. దీన్ని ఆసరాగా చేసుకున్న వ్యాపారులు రకరకాల విత్తనాలను రైతులకు మాయమాటలు చెప్పి అంటగడుతున్నారు.

-సన్నదొడ్డు రకాలపై సందిగ్ధత

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో హామి మేరకు ఇస్తానన్న క్వింటాకు రూ.500బోనస్ విషయంలో రైతులు తికమక పడుతున్నారు. కేవలం సన్న రకాలకే ఇస్తామని చెప్పడంతో రైతులు ఆలోచనలో పడ్డారు. సాధారణంగా దొడ్డు రకాలకు సన్న రకాలతో పోలిస్తే సేద్యపు ఖర్చు తగ్గడంతో పాటు తెగుళ్లు, బెడద తక్కువని గత అనుభవాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. దీంతో రైతులు దొడ్డు రకాల సాగుకే మొగ్గు చూపుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించిన రైతులకు పచ్చి ఎలక్కాయి గొంతులో పడ్డ సందంగా మారింది. సన్నాలు సాగుచేద్దామంటే తెగుళ్లు, ఖర్చుల భయం. దొడ్డు రకాలు సాగు చేద్దామంటే బోనస్ పోతుందేమోనన్న భయం రైతుల్లో కొట్టుమిట్టాడుతుంది. వాతావరణ పరిస్థితుల నేల స్వభావాన్ని బట్టి కొన్ని రకాలు కొన్నికొన్ని ప్రాంతాలకే లాభసాటిగా ఉంటాయి. అలాంటి పరిస్థితుల్లో రైతు సందిగ్ధంలో పడుతున్నాడు. ప్రభుత్వం సూచిస్తున్న రకాలలో ఎక్కువశాతం తెలంగాణలోని పరిశోధన కేంద్రాల నుండి వచ్చినవే ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలో రైతులు మాటేరు, బాపట్ల, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధనా కేంద్రాల నుండి కొత్త కొత్త రకాలను దిగుబడి చేస్తున్న దృష్ట్యా సాగులోకి తీస్తున్నారు. సన్నరకం, దొడ్డురకం ఏ పంట పండించినా ప్రభుత్వం క్వింటాకు రూ.500బోనస్ ఇవ్వాలని మండల రైతులు కోరుతున్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## అతిథి అధ్యాపకులకు ధరఖాస్తుల ఆహ్వానం

మరిపెడ,జూన్27,(ప్రభాతవార్త)

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరిపెడలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.కవిత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖాళీల వివరాలు తెలుగు-1, ఇంగ్లీష్-1, అర్ధశాస్త్రం-1, వాణిజ్యశాస్త్రం-2, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్-1 సైసబ్జెక్టులో సంబంధిత పిజి కలిగి ఉండాలి. నీట్/సెట్/స్లేట్, పిహెచ్డి బోధన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ ధరఖాస్తును జూలై 2 మంగళవారం సాయంత్రం 4.30గంటల వరకు కళాశాలలో సమర్పించాలని కోరారు. తేది:08-07-2024 బుధవారం ఉదయం 10.30గంటలకు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాబాద్లో జరిగే ఇంటర్వూలకు హాజరుకావాలని కోరారు.

## విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చూడాలి

**-ఐటిడిఏ పిఓ చిత్రమిశ్రా**

మహబూబాబాద్ రూరల్,జూన్27,(ప్రభాతవార్త)



వసతి గృహాల్లో విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా అన్నారు. గురువారం మహబూబాబాద్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఏహెచ్ఎస్ ముత్యాలమ్మగూడెం, గూడూరు మండలంలోని దామరవంచ గిరిజన సంక్షేమ కళాశాలలను సందర్శించి తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి ఆహార నాణ్యతా ప్రమాణాలను, డైనింగ్హాల్, త్రాగునీటి నిర్వహణ తదితర వాటిని పరిశీలించారు. డైనింగ్, కాంప్లెక్స్ టాయిలెట్ సంబంధిత మరమత్తులు ఏమైనా ఉంటే ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భవనం పైకప్పు, త్రాగునీటి సరఫరా లీకేజి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని త్వరగా రిపేరు చేయించి పిల్లలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న తరగతి గది, డార్మిటరీలలో లైట్లు, ఫ్యాన్లు పరిశీలించారు. సంస్థలో కొనసాగుతున్న మరమత్తు పనులే కాకుండా ఏదైనా బ్యాలెన్స్ పని ఉంటే అవసరానికి అనుగుణంగా పూర్తిచేయాలన్నారు. ఆమె వెంట డిడి ఎర్రయ్య, ఆర్సివో రాజ్యలక్ష్మి, ఎటిడివో సత్యవతి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం మారినా ఆ అధికారి స్థానచలనం ఉండేనా

మహబూబాబాద్ రూరల్,జూన్27,(ప్రభాతవార్త)

జిల్లాకేంద్రంలోని గిరిజన సంక్షేమశాఖ ఏటిడివోగా బాధ్యతలు చేపట్టి గత కొన్ని సంవత్సరాలు అవుతున్నప్పటికీ గత ప్రభుత్వంలో మంత్రివర్యులుగా చేసిన వ్యక్తికి అనుకూలంగా వ్యవహరించిన వ్యక్తి నేటికి అయన ఆడిందేఆట పాడిందే పాటగా నడుస్తుండడం విస్మయం కలిగిస్తుంది. గతంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ అయి విద్యార్థినిలు హాస్పిటల్కు చేరి తీవ్ర సంక్షోభానికి గురైనప్పటికీ సంబంధిత అధికారి ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరించిన తీరు అందరికి తెలిసిందే. విద్యార్థి సంఘం నాయకుల ఎటిడివో చేస్తున్న వ్యవహారశైలి పట్ల పలుమార్లు సస్పెండ్ చేయాలని కోరినా కనీసం బదిలీ కూడా చేయకపోవడం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడినట్లేఅవుతుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఆ అధికారిని బదిలీ చేస్తే గిరిజన శాఖ మెరుగుపడుతుందని విద్యార్థిని విద్యార్థులు కోరుతున్నారు.

## ఆర్టీఎస్ను జెన్కోనే నిర్మించాలి

**- మణుగూరు బిటీపీఎస్ వద్ద టీజీపీఈ జేఏసీ నిరసన**

మణుగూరు, (ప్రభాతవార్త), జూన్ 27 :

టీఎస్ జెన్కో ఆధ్వర్యంలోనే రామగుండం థర్మల్ స్టేషన్(ఆర్టీఎస్) విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలని డిమాండ్ చేస్తూ గురువారం మణుగూరు బిటీపీఎస్ సీఈ కార్యాలయం వద్ద తెలంగాణ పవర్ ఎంప్లాయిస్(టీజీపీఈ) జేఏసీ సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జెన్కో ఆధ్వర్యంలో నిర్మిస్తే విద్యుత్ సంస్థతో పాటు ఉద్యోగులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. ఆర్టీఎస్లో నిర్మించబోయే విద్యుత్ కేంద్రాన్ని జెన్కోకు అప్పజెప్పే వరకు ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం చీఫ్ఇంజనీరు బి.బిచ్చన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎస్.శ్రీనివాసరెడ్డి, సి.రాజబాబు, నరేష్, వి.ప్రసాద్, ఎస్.సత్యనారాయణ, బి.కృష్ణ, వీరస్వామి, దయాకర్, వెంకట్రామ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ కల సాకారమైంది

**- దార్శనికుడు కేసీఆర్**

**- సీతారామ ఎత్తిపోతల పథకం ట్రయల్రన్ విజయవంతం శుభసూచకం**

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

మణుగూరు, (ప్రభాతవార్త), జూన్ 27 :



సీతారామ ఎత్తిపోతల పథకం ట్రయల్రన్ విజయవంతం కావడం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు శుభసూచకమని, కేసీఆర్ కల సాకారమైందని, దార్శనికుడు కేసీఆర్ అని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు బీఆర్ఎస్పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలని సంకల్పించిన నాయకుడు కేసీఆర్ అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ట్రయల్రన్ విజయవంతమైనందుకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైతులకు, ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రంతో పోరాడి సీతారామ ప్రాజెక్టుకు అన్ని అనుమతులు మంజూరుచేయించి 90శాతం పనులు పూర్తిచేయించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్కు దక్కుతుందన్నారు. కేసీఆర్ హయాంలోనే మొదటిసారి డ్రైరన్ కూడా నిర్వహించడం జరిగిందన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం సీతమ్మసాగర్ బ్యారేజీ సహా మొత్తం పంప్హౌజ్ల పని పూర్తయ్యిందన్నారు. లింక్ కెనాల్ను పూర్తిచేసి ప్రాజెక్టును సమర్థవంతంగా వినియోగించుకుంటే 6లక్షల75వేల పైచిలుకు ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఆలోచనే తెలంగాణ రైతాంగానికి శ్రీరామరక్ష అన్నారు. ఒకపక్క కాళేశ్వరం నిర్మిస్తూనే మరోవైపు సీతారామ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తిచేసిన ఘనత కేసీఆర్దని అన్నారు. ఈ ప్రాజెక్టు ఆగిపోవాలని కాంగ్రెస్ కార్యకర్త తెల్లం నరేష్తో కోర్టులో కేసు వేయించింది స్వయాన కాంగ్రెస్పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య అని అన్నారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు పర్యటనకు వచ్చినా ప్రజలకు ఒనగూరింది ఏమీలేదని, ప్రాజెక్టు వద్ద తట్టెడు మట్టి కూడా పోయలేదన్నారు. దమ్ముంటే సీతారామ ప్రాజెక్టుపై ఎంత ఖర్చుచేశారో చెప్పండి అని, పైసా ఖర్చు పెట్టకుండా స్విచ్ ఆన్చేసిన మంత్రి తుమ్మల నా కల నెరవేరిందని చిలకపలుకులు పలకడం హాస్యాస్పదంగా, విడ్డూరంగా ఉందన్నారు. దమ్ముంటే ప్రాజెక్టు పూర్తిచేయాలని జిల్లా ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నానని ఆయన తెలిపారు.

## పాయిన ఫోన్ను తిరిగి అప్పగించిన పోలీసులు

మహబూబాబాద్,జూన్27,(ప్రభాతవార్త)

మున్సిపాలిటి పరిధిలోని ఒ వ్యక్తి తన ఫోన్ను పోగొట్టుకున్నాడు. బాధితుడు పోలీస్ స్టేషన్లో ధరఖాస్తు ఇవ్వగా సిఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసిన రూరల్ ఎస్సై దీపిక విచారణ చేపట్టి సదరు వ్యక్తికి చెందిన ఫోన్ను బాధితునికి అప్పగించారు. దీంతో బాధితుడు సంతోషం వ్యక్తంచేశాడు.



## ఇసుక ట్రాక్టర్లతో నష్టం వాటిల్లుతుందని పిర్యాదు

నెల్లికుదురు, జూన్ 27, ప్రభాతవార్త



ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల తాకిడికి తమ సాగునీటి పైపులు పాడైపోతున్నాయని,అధికారులు పట్టించుకుని అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంతోపాటు పైపులకు నష్టపరిహారం చెల్లించేలా న్యాయం చేయాలని కోరుతూ స్థానిక పోలీస్‌స్టేషన్లో మండల కేంద్రానికి చెందిన రైతులు పులి వెంకన్న,నాయిని వెంకటరామిరెడ్డి,కోల సోమయ్య, నిమ్మకాయల రాము గురువారం పిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మా వ్యవసాయ పోలాలు ఆకేరువాగు ఒడ్డున ఉన్నాయని,మా పోలాల వద్దకు ట్రాక్టర్లు రావలాంటే బాట లేదని,కానీ బ్రహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన జెల్ల వెంకటయ్య అనే అతను ఆకేరువాగులోకి అక్రమ ఇసుకును తరలించడానికి బాటను ఏర్పాటు చేసి ప్రతి ట్రాక్టర్‌కు రూ.2వందలు వసులు చేస్తుండటంతో ఆబాట గుండా వచ్చిన ట్రాక్టర్లు మేము ఆకేరువాగులో పంటలసాగు కోసం నీటి పారింకోవడానికి వేసుకున్న పైపులను పగులకొట్టి నష్టం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.అసలు ఆకేరువాగులో అక్రమ ఇసుక పర్మీషన్లు ఏమిటనీ,దానికి డబ్బులు తీసుకొవడం ఏమిటనీ ఇంతా నిత్యం పగలు,రాత్రి ఇదే తంతు జరుగుతున్నా అధికారులకు పట్టింపు లేదన్నారు.ఈరోజు మా పైపులు పగులడంతో నీరు లేక వ్యవసాయ భూములు బీడు భూములుగా మారే పరిస్థితి దాపురించిందని ఇదే విదానం కొనసాగుతే మేము పంటలు పండించుకోలేమని ఈక్రమంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని,తక్షణమే అక్రమ ఇసుక ట్రాక్టర్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని,పైపులు పగలడంతో రూ.15వేల నష్టం వాటిల్లిందని,నష్టం పరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.

## శిథిలావస్థలో ఇల్లు

### గూడుకోసం అందుడికి తోడైన వృద్ధతల్లి కుటుంబం


నర్సింహులపేట,జూన్ 27, ప్రభాతవార్త



చిన్నతనంలో తండ్రిని కోల్పోయి,కండ్లు కన్పించని అందుడు,అ అందునికి అండగా వృద్దురాలైన తల్లి వీరికి ఓ శిథిలావస్థకు చేరుకున్న ఓ ఇల్లు,అ ఇల్లు ప్రస్తుతం వర్షాకాలం కావడంతో కండ్లు కనపడని కబోదికి,చేతకాని స్థితికి చేరుకుని వృద్దురాలైన తల్లికి చినుకుపడితే చిత్తడిగా మారిన ఇల్లు.ఈ అద్వాన్న దీనస్థితిలో ఉండి దాతలు సహకరించి అంగులు,అర్హాటాలు లేకున్నా నీడకోసం తల్లడిల్లుతూ..దాతలకోసం ఎదురుచూస్తున్న కుటుంబం కథ.వివరాల్లోకి వెళితే....మండలంలోని పెద్దనాగారం గ్రామానికి చెందిన నాగన్న పటుకతోనే గుడ్డివాడు, చిన్నతనంలోనే తండ్రి కోల్పోయిన క్రమంలో తల్లి బక్కమ్మ కొడుకు అన్ని సపర్యాలు చేస్తుంది.కానీ వయస్సు మీదపడిన తల్లిబక్కమ్మ బతుకు బారంగా తయారైంది.ఈ నేపద్యంలో ఏమి చేయలేని నిస్సాయస్థితిలో ఉన్న అందుడైన కుమారుడు,వృద్దురాలైన బక్కమ్మ ఉండలానికి ఉన్న ఇల్లుకాస్త శిథిలావస్థకు చేరుకోవడంతో తలదాచుకోవడానికి దాతులు ముందుకొచ్చి కొద్దిపాటి ఇంటి నిర్మాణానికి సహాకరించాలని అభ్యర్దిస్తున్నారు.

## తాటిచెట్లు అగ్నికి ఆహుతి

చిన్నగూడూరు,జూన్27,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని స్థానిక ముత్యాలమ్మ కుంట చెరువు కట్టపై ప్రభుత్వం వన సంరక్షణలో భాగంగా ఈత చెట్లను నాటడం జరిగింది. ఉపాధిహామి కూలీలు చెరువుకట్టపై ఉన్న తుమ్మ చెట్లను వాటిని కాల్చే క్రమంలో ఈతచెట్లు కూడా అగ్నికి దగ్ధమైయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం గౌడకులస్తుల ఉపాధికి ఈ చెట్లను నాటగా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం వలన తాటి వనాలు అగ్నికి ఆహుతి అయ్యాయి.

## పురుగుల మందు డబ్బాతో హల్‌చల్

### తహశీల్దార్ కార్యాలయంలో రైతు ఆత్మహత్య యత్నం

### భూసమస్య పరిష్కరించాలని చెట్టెక్కిన రైతు

నర్సింహులపేట,జూన్ 27, ప్రభాతవార్త



భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయంలో చెట్టుపైకెక్కి అత్మహత్యయత్నానికి పాల్పడ్డ సంఘటన మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే....మండలంలోని పెద్దనాగారం రెవిన్యూ పరిధిలోని అజ్మాతండాకు చెందిన భూక్య బాలుకు సర్వే నెంబర్ 498లో 2ఎకరాల సాగుభూమి ఉంది.కానీ కొత్తపాసు పుస్తకం రాలేదని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం దక్కలేదు.తనకున్న 2ఎకరాల్లో 28గుంటల భూమిని అవసరం నిమిత్తం మరోకరికి 2021లో రూ.15లక్షలకు విక్రయించుకున్నాడు.కొనుగోలు చేసిన వారు రిజిస్ట్రేషన్ చేయాలని ఒత్తిడి చేయడంతో పాతపాసుపుస్తకం ప్రకారం అట్టిభూమి వేరే రైతుల పేర్లతో ఉండటంతో రిజిస్ట్రేషన్ కావడం లేదు.దీనితో గురువారం సర్వేయర్ నిత్య భూమి సర్వేకోసం వెళ్ళగా పక్క రైతులు సహకరించకపోవడమే కాకుండా ఘర్షనకు దిగడంతో వెనుతిరిగారు.దీనితో అందోళన చెందిన రైతు బాలు భూసమస్య పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ అవరణలో ఉన్న చెట్టు పైకెక్కి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించగా గమనించిన రెవిన్యూ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చి కిందికి దిగాలని బతిమలాడుతుంగానే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు,తహశీల్దార్లు భూ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతు శాంతించి కిందికి దిగాడు.

**తహశీల్దార్ నాగరాజు :** ఈ విషయమైన తహశీల్దార్ నాగరాజును వివరణ కోరగా 498 సర్వే నెంబర్‌లో 3ఎకరాలకు గాను 4ఎకరాల భూమి వేరే రైతుల పేర్లపై ఉందని,క్షేత్రస్థాయిలో విచారణ జరిపి బాదిత రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రులకు అనుమతి తప్పనిసరి

తొర్రూరు,జూన్ 27,ప్రభాతవార్త



పట్టణంలో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ మురళీధర్ తెలిపారు.గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.కళావతి భాయి ఆదేశాల మేరకు తొర్రూరు పట్టణంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ మురళీధర్ నేతృత్వంలో నోద హాస్పిటల్,సుప్రీత హాస్పిటల్స్ ను,విజయలక్ష్మి క్లినిక్,దయాగ్నస్టిక్స్ మాతృశ్రీ దయాగ్నస్టిక్స్‌ను తనిఖీ చేయడం జరిగింది.ఇందులో భాగంగా మాతృశ్రీ దయాగ్నస్టిక్స్‌ను అనుమతి లేకుండా నడుపుతున్నందుకు గాను నోటీసులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు దరల పట్టికను,డాక్టర్ల వివరాలను ప్రదర్శించాలని,ఫైర్ సేఫ్టీ మెనర్స్‌కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని,బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రమాణాలను పాటించాలని లేనియెడల చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్,హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

### త్రాగునీటి పరిసరాలు శుభ్రం

చిన్నగూడూరు,జూన్27,ప్రభాతవార్త



మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల దగ్గరగా ఉన్న త్రాగునీటి పరిసరాలు అపరిశుభ్రం అనే కథనానికి స్పందన లభించింది. మండల అభివృద్ధి అధికారి గ్రామసిబ్బందితో బోరింగ్ చుట్టూ అపరిశుభ్రంగా ఉన్న చెత్తచెదారాన్ని తొలగించి త్రాగునీటి పరిసరాలు చుట్టూ పరిశుభ్రంగా చేయించారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. దీంతో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదిగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కృషిచేసిన వార్త విలేఖరిని పలువురు అభినందించారు.

# తొర్రూరు వార్త

## ఏజెన్సీలో గిరిజనేతరుల భూములకు రక్షణ కల్పించాలి

### - మంత్రి పొంగులేటికి సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథ) నాయకుల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 :



ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనేతరుల భూములకు రక్షణ కల్పించాలని, పోడుభూములకు పట్టాలురాని గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని, వలస ఆదివాసీలకు కుల సర్టిఫికెట్లు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథ) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన ఐఎఫ్‌టీయూ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 :

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్‌కమిటీ వేతనాల అమలుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా నాయకులు గురువారం మణుగూరుకు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగీలాల్, శివరామకృష్ణ, గురుమూర్తి, నాగేశ్వరరావు, ప్రసాద్, కట్టా మహేష్, శ్రీనివాస్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణానికి భూమిపూజ

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 కొత్త సైట్ఆఫీస్ నందు బీఎస్ఎన్ఎల్ సెల్‌టవర్ నిర్మాణానికి ఏరియా జీఎం దుర్గం రామచందర్ గురువారం భూమిపూజ నిర్వహించారు. ఏరియా అధికారులు డి.శ్యాంసుందర్, నర్సి రెడ్డి, డి.వెంకటేశ్వర్లు, కె.వెంకట్రావు, ఎస్.రమేష్, లక్ష్మిపతిగౌడ్, వీరభద్రుడు, శ్రీనివాస్, మదార్‌సాహెబ్, కార్మిక సంఘాల నాయకులు బి.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం దశలవారీ పోరాటాలు

### - మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 :

కేంద్రంలో కొత్తగా ఏర్పాటైన బీజేపీ ప్రభుత్వం సింగరేణిలో ఉన్న బొగ్గు గనులను మరోమారు వేలం వేయడాన్ని నిరసిస్తూ సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం దశలవారీ పోరాటాలు చేయాలని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే టీబీజీకేఎస్ నాయకత్వం ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ సింగరేణి వ్యాప్తంగా ఉన్న టీబీజీకేఎస్ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుకు బీఆర్ఎస్‌పార్టీ మద్దతుకావాలని ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను స్వయంగా కలిసి కోరడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, కార్మికశ్రేయస్సు, సింగరేణి పరిరక్షణ కోసం టీబీజీకేఎస్ చేపట్టే ఉద్యమ కార్యాచరణ ప్రణాళికకు బీఆర్ఎస్ పూర్తిమద్దతు ఇస్తుందని ఆయన తెలిపారని అన్నారు. ఈ సమావేశంలో పవన్‌కుమార్, మురళి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా సాగిన వెంకటాపూర్ సర్వసభ్య సమావేశం

### సజావుగా సాగిన వెంకటాపూర్ సర్వసభ్య సమావేశం
### ఎంపీపీ,జడ్పీటీసీ,ఎంపీటీసీలకు సన్మానం
### పీఆర్ ఏఈని సన్మానించిన ఎంపీపీ, జడ్పీటీసీలు



వెంకటాపూర్, జూన్ 27, (ప్రభాతవార్త) : ములుగు జిల్లా వెంకటాపూర్ మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్ అధ్యక్షతన గురువారం సజావుగా సాగింది. జడ్పీటీసీ గై రుద్రమ అశోక్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశంలో మండల స్పెషలాఫీసర్ శ్రీపతి, ఎంపీడీఓ రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయా శాఖల అధికారులు ఎజెండా ప్రకారం తమ శాఖ పరిధిలో చేసిన పనులను వివరించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అయితే ఎంపీటీసీలు గత జనరల్ బాడీలో జరిగిన ఆయా శాఖల అభివృద్ధి కార్యక్రమాల ప్రతులను తమకు అందజేయాలని కోరగా కేవలం 8 శాఖలకు చెందిన అధికారులు మాత్రమే అందజేశారు. ఈ విషయంపై కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొనగా ఎంపీటీసీలు సభ నుండి బయటికి వెళ్లారు. ఈ నేపథ్యంలో మిగతా శాఖల అధికారుల సమాచారం ఇచ్చేందుకు అధికారులు హామీ ఇవ్వగా వారు తిరిగి సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ గై రుద్రమ అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్‌లు మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో ఇదే చివరి మండల సర్వసభ్య సమావేశమని, మండల అభివృద్ధికి అధికారులు ఎంపీటీసీలు, ప్రజలు ఎంతగానో సహకరించారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను శాలువాలతో ఘనంగా సన్మానించి ఐదేళ్లు వారు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజు, ఏపీఓ సునీత, ఏపీఎం రవి, పీఆర్ ఏఈ పూర్ణచందర్, సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు. కాగా మండల పంచాయతీరాజ్ ఇంజనీర్ పూర్ణ చందర్ తాను వెంకటాపూర్ ఏఈగా విధుల్లో చేరినప్పటి నుండి ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నందున ఆయనను జడ్పీటీసీ గై రుద్రమ దేవి, ఎంపీపీ బుర్ర రజిత, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్‌లు మాద్దుల రమేష్, కుమార స్వామి, వైస్ ఎంపీపీ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందుబాటులోకి దహన సంస్కార ఛార్జీలు

### పేదలకు అందుబాటులోకి దహన సంస్కార ఛార్జీలు
### ఇన్‌ఛార్జి సిడిఎంఏ విపి.గౌతమ్ కమిషనర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన



పోచమ్మ మైదాన్, జూన్ 27, (ప్రభాతవార్త) గ్రేటర్ వరంగల్ మహానగరంలోని పేదలకు అందుబాటులోకి దహన సంస్కార ప్రక్రియ ఛార్జీలు ఉండాలని ఇన్‌ఛార్జి సిడిఎంఏ విపి.గౌతమ్ అభిప్రాయ పడ్డారు. గురువారం బల్దియా పరిధిలోని పలు ప్రాంతాల్లో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి పరిశీలనలు జరిపారు. ఈ సందర్భంగా రాంపూర్ డంప్ యార్డులో జరుగుతున్న బయో మైనింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి బయో మైనింగ్ ఆలస్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బయో మైనింగ్ పూర్తి అయిన ప్రాంతాన్ని రెడిమినేషన్ చేయాలని ఆ ఏరియాలో బ్యూటిఫికేషన్ క ఒసం వాడాలని, పొడి చెతనతను ఎక్కడ డంప్ చేస్తున్నారని, తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. 57వ డివిజన్‌లో గల మోడల్ వైకుంఠ ధామాన్ని ఎస్‌హెచ్‌జిలకు నిర్వహణ కోసం అప్పగించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. దహన సంస్కార నిర్వహణకు ఎంత ఛార్జి వసూలు చేస్తున్నారు. ఇంతు కోసం ప్రత్యేకమైన ఫోన్‌పే, గుగూల్ పే నెంబర్ ఏర్పాటు చేయాలని, ఇంటి వదనద నుండే జిడబ్ల్యుఎంసి యాప్ ద్వారా దహన సంస్కాకు ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకునే సౌకర్యం కల్పించి మరణాలకు సంబంధించి సమాచారం బల్దియా కార్యాలయానికి ఎప్పటికప్పుడు పంపాలని కోరారు. పేదలక కూడా ఈ సౌకర్యం వినియోగించుకునేలా తక్కువ ఛార్జీలు చెల్లించి దహన సంస్కాలు నిర్వహించే అవకాశాన్ని కల్పించాలని అన్నారు. అనంతరం సర్క్యూట్ గెస్ట్‌హౌస్ ప్రాంతంలో బల్దియా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఈ కృష్ణారావు, సిఎం హెచ్ఓ డా.రాజేష్, హెచ్ఓ రమేష్, టిపిఆర్ఓ కోలా రాజేష్‌కుమార్, ఈఈలు సంజయ్ కుమార్, శ్రీనివాస్, డిఈ రవికుమార్, ఏఈ హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పులో 4 రోజులుగా తాగునీటి కటకట

### నేటి నుంచి నగరంలో నీటి సరఫరా యథాతథం
### గ్రేటర్ వరంగల్ డిఇ రంగారావు
### మంచినీటి సరఫరా నిలిపివేతపై అసంతృప్తి

పోచమ్మ మైదాన్/కార్పొరేషన్, జూన్ 27, (ప్రభాతవార్త) నగరంలో నాలుగు రోజులుగా తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పోచమ్మ మైదాన్‌లో జరుగుతున్న ప్రధాన పైపల్ లైన్ మరమ్మతు పనులకు గురువారం బల్దియా అధికారులు డిఇ రంగారావు, ఈఈ శ్రీనివాసరావులు క్షేత్రసానతయిలో పరిశీలించారు. వరంగల్, దేశాయిపేట, ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ పరిధిలోని పోచమ్మ మైదాన్ వద్ద ప్రధాన పైప్‌లైన్ మంచినీటి ప్రధాన పైప్‌లైన్ మరమ్మతులకు గురువారం సాయంత్రం పూర్తయ్యాయని అధికారులు, నీటి సరఫరా ట్రయర్ రన్ కూడా నిర్వహించామని డిఈ తెలిపారు. శుక్రవారం నుంచి నీటి సరఫరా యథాతథంగా ఉంటుందని తెలిపారు.

**రోడ్లు అస్తవ్యస్తం-బురదమయంగా పోచమ్మ మైదాన్**

పదే పదే నీటిపైపు లీకేజలు కావడంతో నగరంలోని రోడ్లను దిగ్బంధించి అడ్డగోలుగా ప్రధాన రహదారిని తవ్వుతున్నారు. దీంతో రోడ్లు అస్తవ్యస్తంగా మారుతున్నాయని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్రమంత్రి కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న న ప్రాంతంలో గతంలో లాగే ముందస్తు జాగ్రత్తలతో ప్రణాళిక ప్రకారం చేయవలసిన పనుల్లో అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లేకపోవడం వలన గుత్తేదారు నాణ్యతా ప్రమాణాలు పాటించపోవడం ప్రజలకు శాపంగా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి. మంత్రి కొండా సురేఖ నియోజకవర్గంలో తాగునీటి, ఇతర సమస్యలపై ఎవరిని కలవాలో, ఎవరిని చరవాణిలో సంప్రదించాలో తెలియని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.




# రాష్ట్రంలో రాక్షస పాలన అంతం కావాలి

తుర్కపల్లి (ప్రభాతవార్త):



రాష్ట్రంలో రాక్షస పాలన అంతం కావాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఏడు నెలలో ప్రజలు 70 ఏళ్ల అరగోష పడుతున్నారని అన్నారు. ఉద్యమ పరంగా కేసీఆర్ కొత్త రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా అనేక సంక్షేమ పథకాలను సాగించిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ లేకుండా సస్యశ్యామలం లేకుండా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసినట్లు అన్నారు. తెలంగాణలో అద్వాన్న పరిస్థితులు, అబద్ద కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కాంగ్రెస్, బీజేపీ రెండు జాతీయ పార్టీలు తెలంగాణను అన్ని విధాలుగా అనగదొక్కియాయని అన్నారు. పోలీస్ వ్యవస్థ చాలా అధ్వాన్నంగా తయారైందని అన్నారు. రాష్ట్రంలో అన్ని అడ్మినిస్ట్రేటివ్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో పూర్తిగా విఫలమైందని అన్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు ఇస్తామన్న పెన్షన్ ఇవ్వడం లేదని అన్నారు. మోసపూరిత ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించినట్లు తెలిపారు. మోసపూరిత ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించినట్లు తెలిపారు. మెగా డీఎస్సీ ఏమైందని అన్నారు. గ్రామాల్లో 24 గంటల కరెంటు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కేసీఆర్ 24 గంటలు కరెంటు ఇచ్చి పరిశ్రమలు, ఐటీ కంపెనీలను అభివృద్ధిలోకి తీసుకువచ్చారని, ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ వస్తే మంచి జరుగుతుందని ప్రజలు ఆశపడ్డారు కానీ ప్రజలు ఆశలు అడియాశలు అయ్యాయని అన్నారు. ముఖ్యమంత్రి పదవి ఉంటుందా ఊడుతుందా అనే భ్రమలో ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఇంటికి వెళ్లి బతిలాడి పార్టీలో చేర్చుకునే కర్మ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రాబోవు కాలంలో తెలంగాణ రక్షణ కోసం కేసీఆర్ మరో ఉద్యమం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు కల్లూరు రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు బద్దు నాయక్, ఏసబోయిన రాజయ్య, ప్రతిభా రాజేష్ నాయక్, మాజీ సర్పంచ్ బిచ్చు నాయక్, నాయకులు చాడ కరుణాకర్ రెడ్డి, గుడిపాటి కర్ణాకర్ రెడ్డి, రావాల ఐలేష్, సాగర్ల పరమేష్ యాదవ్, నారం రెడ్డి, భాస్కర్ నాయక్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా హెల్లన్ కెల్లర్ జయంతి వేడుకలు

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త): ఆదర్శ మూర్తి అసాధరణ ప్రతిభ శాలి, చిన్న తనం నుంచే మూడు రకాల వైకల్యాలను జయించి, అసాధారణ ప్రతిభను కనబర్చిన హెల్లన్ కెల్లర్ జీవితం మనకు ఆదర్శం కావాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుల ధరణి కోట నర్సింహ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ ఆవరణలో జరిగిన హెల్లన్ కెల్లర్ 144వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెల్లన్ కెల్లర్ పుట్టుకతోనే చెవుడు, మూగ, అంధత్వం కలిగి ఉన్నా, అధైర్య పడకుండా ఆమె దివ్యాంగుల, మహిళల హక్కుల కోసం కృషి చేసారని, హెల్లన్ కెల్లర్ రచయితగా, సంఘ సంస్కర్తగా చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు జాగిళ్ళపురం అయిలయ్య, నాయకులు వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాను మహిళాశక్తి దిశగా ఆదర్శవంతంగా నిలపాలి

**-తయారీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాను మహిళాశక్తి దిశగా ఆదర్శవంతంగా నిలపాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్ని మండలాల సీసీలు, ఏపీఎంలు, వీఓలకు మహిళా శక్తి పథకంపై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు జీవనోపాధి కల్పించాలని, వారిని మరింత ఎక్కువగా ప్రోత్స హించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 12మండలాల వారీగా 466మంది వీఓలు, 11,201 స్వయం సహాయక సంఘాలు, 1,25,716మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారని వివరించారు. జిల్లాలో ఈసంఘాల ద్వారా వమిళలకు లక్ష్యానికి మించి ఉపాధిని కల్పించాలని సూచించారు. ఇప్పటివరకు వివిధ రంగాల్లో ఉపాధి కల్పనలో అభివృద్ధి సాధించిన సీసీలు, వీఓలను కలెక్టర్ అభినందించారు. ప్రధానంగా ఏ లబ్ధిదారులైనా మహిళా సంఘంలో తప్పనిసరిగా సభ్యులుగా ఉండాలన్నారు. ఏ పథకంలో అయినా సరే బ్యాంక్ లింకేజీ ద్వారానే రుణాలు మంజూరు అవుతాయన్నారు. మైక్రో ఎంటంర్ప్రైస్ యూనిట్ల ఏర్పాటు కింద ప్రతీ ఒక్క వీఓ లక్ష్యాల వారీగా 25మందిని గుర్తించి మూడురోజుల్లోగా నివేదికను సమర్పించాలని ఆదేశించారు. అలాగే స్వయం సహాయక సంఘాల అకౌంటింగ్ యాప్‌లోను సంబందిత పూర్తి వివరాలను నమోదుచేయాలని సూచించారు. దీనికి రూ.2లక్షల వరకు రుణం అందించనున్నట్లు తెలిపారు. పెరటికోళ్ల పెంపకానికి రూ.3లక్షల వరకు అందిస్తున్నట్లు తెలిపారు. పాడి పశుపోషణ, సంరక్షణ కింద 50వేల వరకు రుణం ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే మీ-సేవా కేంద్రాల ఏర్పాటుకు ఇంటర్మీడియట్ పాస్ అయ్యి ఉండాలని, 18సంవత్సరాల వయసు నిండి ఉండాలని తెలిపారు. ఫుడ్‌ప్రాసెసింగ్ కింద బ్యాంకులో 35శాతం సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ మహిళా శక్తి పథకం కింద సంఘంలో లేని



1800మంది మహిళలను లక్ష్యాల వారీగా స్వయం సహాయక సంఘాల్లో చేర్చాలని తెలిపారు. అదేవిధంగా ఇప్పటివరకు జిల్లాలో లేని వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాల కల్పనకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. కొత్తగా వెదురు తయారీ యూనిట్, బ్యాండ్‌సెట్, డిటర్జెంట్ పౌడర్, సోప్ తయారీ యూనిట్, రెడీమెడ్ గార్మెంట్స్,డిజిటల్ నెట్వర్క్, డయాగ్నస్టిక్ ల్యాబ్, ట్యూషన్ సెంటర్, బ్యూటీపార్లర్,జ్యూట్ బ్యాగ్స్ యూనిట్, పే అండ్ యూజ్ టాయిలెట్స్, లాండ్రీషాపులు, స్టీల్ దుకాణాలు, ఐస్‌క్రీమ్ పార్లర్, తేనె సేకరణ యూనిట్ తదితర వాటి ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కొత్తగా వివిధ రంగాల తయారీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి సంబంధించిన వివరాలను తెలియచేయాలని వీఓలకు సూచించారు. అలాగే మండలస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మండలాల వారీగా ప్రతీరోజు సంబంధిత వివరాలను నమోదు చేయాలని, నివేదికను కూడా సమర్పించాలని ఏపీఎం, డీపీఎం, సీసీలను ఆదేశించారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని, జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని తెలిపారు. అంతకుముందు మహిళా శక్తిపథకంపై సీసీలు, వీఓలకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈసమావేశంలో డీఆర్డీవో మొగులప్ప, డీవీహెచ్ఓ ఎస్ఎల్.మనోహర్, ఏపీడీ శ్రీనివాసరావు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, ఏపీఎంలు, డీపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో గురువారం మీడియాతో పరిచయ కార్యక్రమంను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మీడియా ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో గణనీయమైన ఒరవడులు తీసుకొచ్చేందుకు ప్రయత్ని స్తానని అన్నారు. జిల్లా అభివృద్ధిపై తన ప్రాధామ్యాలకు పాత్రికేయులతో పంచు కున్నారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి కృషి చేస్తానని, విద్యా ర్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యా ప్రమా ణాలు పెరుగుదలకు పాఠశాలలపై పర్యవేక్షణ పెంచుతామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చేపట్టిన పనులు పూర్తయ్యేలా చొరవ చూపుతామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లను బలోపేతం చేసి పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగు పరుస్తా మన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి వైద్యంపై ప్రజలకు నమ్మకం పెంపొందిస్తామని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా ఉచిత వైద్య పరీక్షలు ప్రజలు వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాలు మొదలుకొని సర్వజన ఆసుపత్రి వరకు కాలానుగుణంగా వచ్చే





వ్యాధులు ప్రబలకుండా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. వర్షాకాలంలో వరత ప్రభావిత ప్రాంతాలను ముందస్తుగా గుర్తించి ప్రజలకు ఇబ్బందులు తెలత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడానికి మండల వారిగా కార్యచరణ ప్రణాళిక రూపొందిచనున్నామని తెలిపారు. ముంపు ప్రాంతాలను గుర్తించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులు కలెక్టరేట్ ముందు పాత్రికేయులకు కేటాయించిన స్థలాల్లో ఇండ్లు నిర్మాణానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో పాత్రికేయుల పిల్లలకు 50% శాతం ఫీజు రాయితీ కల్పించాలని, అర్హులైన పాత్రికేయులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్వో శ్రీనివాస్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో ఇంటర్ ప్రెటేషన్ పనుల్లో వేగం పెంచాలి

**రామప్ప బండ్ సుందరీకరణ చేయాలి**

**జిల్లాను టూరిజం హబ్‌గా రూపొందించాలి**

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

*ములుగు, జూన్ 27, ప్రభాతవార్త :*

ప్రసాద్ స్కీంలో భాగంగా మంజూరైనా ఇంటర్ ప్రెటేషన్ సెంటర్ పనులలో వేగం పెంచాలని సంబంధిత టూరిజం శాఖ ఇంజనీరింగ్ అధికారులను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశించారు. వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని ప్రసాద్ స్కీం లో మంజూరైన ఇంటర్ ప్రెటేషన్ సెంటర్ నిర్మాణ పనులను రామప్ప దేవాలయ ఈస్ట్ రోడ్, మెయిన్ కెనాల్, రిజర్వాయర్, బండ్ లను జిల్లా కలెక్టర్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రామప్ప దేవాయలం తూర్పు ముఖ ద్వారం ఎదురుగా 10 ఎకరాల విస్తీర్ణంలో 61.99 కోట్ల రూపాయలతో గ్లాస్ వర్క్‌తో కూడిన ఫుడ్ కోర్ట్ అలంకారాలతో కూడిన సావనీర్ స్టాల్స్ (9 స్టాల్స్), టాయిలెట్ బ్లాక్ 2, సెక్యూరిటీ క్యాబిన్ 2, కాంపౌండ్ వాల్ మరియు అలంకార గేట్లు పరికరాలతో ఫౌంటేన్ నిర్మాణం, అలంకారంతో పంపు, సంప్ నిర్మాణం పనులలో వేగం పెంచాలని టూరిజం శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ రామప్ప సరస్సు ను సందర్శించి నీటి నిల్వ సామార్థ్యం ఆయకట్టు తదితర అంశాలను నీటి పారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బండ్ వైండింగ్, సుందరీకరణ పనులను ప్రారంభించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. బండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను వెంటనే తొలగించాలని స్థానిక ఎంపీఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీపతి, నీటిపారుదల శాఖ డీఈ రవీందర్ రెడ్డి, టూరిజరం శాఖ డీఈ రామకృష్ణ, ఏఈ విజయ్, తహసీల్దార్ సదానందం, ఎంపీడీఓ రాజు, ఎంపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా టూరిజం మేనేజ మెంట్ కమిటీ ఏర్పాటు చేసి సమీక్షా సమావేశం కలెక్టర్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టమ్మ దేవాల యం, రామప్ప దేవా లయం, లక్నవరం, తాడ్వాయి లోని బ్లాక్ బెర్రీ ఐలాండ్, బొగత, మల్లూరు దేవాలయం, కిన్నెర సాని, స్టాటింగ్ పాయింట్ ఐల లవ్వాల, ట్రిక్కెంగ్ జిల్లాలో ఉన్న తదితర టూరిజం స్థలాలను గుర్తించి జిల్లాలో ఉన్న టూరిజం స్థలాలను రూట్ మ్యాప్ కమిటీ తయారు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి శివాజీ, డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్, పిఆర్ ఈఈ నారాయణ, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్ టూరిజం ఏఈ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌కు ఎంపికైన క్రీడాకారుడు

**అభినందించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

*ములుగు, జూన్ 27, ప్రభాతవార్త :*



ములుగు జిల్లాకు చెందిన హ్యాండ్ బాల్ క్రీడాకారుడు ఇండియన్ టీంకు ఎంపికైన బొమ్మ రాజు శివాజీని జిల్లా క్రీడల అధికారి తుల రవి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గురువారం తన చాంబర్‌లో శాలువాతో సన్మానించారు. ఈ క్రీడాకారునికి కోచ్‌గా పర్వతాల కుమార స్వామి వ్యవహరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా ఏర్పాటు జరిగాక మొదటి సారిగా అంతర్జాతీయ స్థాయిలో మనవాడు ఎంపిక కావడం జరిగిందని, ఇందుకు కృషి చేసిన కోచ్ కుమార స్వామి అభినందనీయుడని తెలిపారు. అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారుడు శివాజీ జోర్ధాన్ దేశంలోని అమ్మాన్‌లో జరిగే అంతర్జాతీయ టోర్నమెంట్‌లో పాల్గొనడం జరుగుతుందని కోచ్ పర్వతాల కుమార స్వామి తెలిపారు.

# వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**మొదటి పేజి తరువాత**

హనుమకొండ వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారిక పర్యటన నేపథ్యంలో మీడియా సమావేశాన్ని మంత్రి నిర్వహించారు. మీడియా సమావేశంలో రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుండి నేరుగా హెలికాప్టర్ ద్వారా వరంగల్ టెక్స్‌టైల్ పార్కుకు చేరుకుంటారని అన్నారు. టెక్షైల్ పార్కులో ఫోటో ఎగ్జిబీషన్‌ను సీఎం పరిశీలిస్తారని పేర్కొన్నారు. వరంగల్ టెక్ష్టైల్ పార్కు సందర్శన అనంతరం పూర్వ సెంటల్ జైల్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పరిశ్ర లిస్తారని అన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌కు చేరుకొని అభివృద్ధిపై మంత్రులు ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, ఉన్నతా ధికారులతో సీఎం సమీక్షిస్తారని తెలిపారు.ఈ సమావేశంలో మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

